విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 11, సెప్టెంబర్ 2024 — 8 పేజీలు

జల్ జీవన్ లక్ష్యాన్ని సంపూర్తిగా సాధించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జల్ జీవన్ మిషన్ లక్ష్య సాధనలో భాగంగా ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి కనెక్షన్ సదుపాయం కల్పించడంతో పాటు.. వంద శాతం కుళాయి కనెక్షన్లను నిర్వహణలోకి తీసుకు రావాలని.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆర్.డబ్ల్యు.ఎస్., పారిశుద్ధ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జల్ జీవన్ మిషన్ ద్వారా.. జిల్లాలో అమలవుతున్న శుద్ధ తాగునీటి సరఫరా పనుల పురోగతిపై.. ఆయా గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ ఇంజనీరింగ్ అధికారులు, సహాయకులతో.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా శుద్ధ తాగునీటి సరఫరా అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కుళాయి కనెక్షన్లను పూర్తి స్థాయిలో నిర్వహణలోకి వచ్చేలా పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో తాగునీటి పథకాల అమలు పనితీరును మెరుగు పరిచేందుకు క్రమం తప్పకుండా -5లో

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు

విశాలాంధ్ర-మదనపల్లె: విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ,రాష్ట్రంలోని అఖిలపక్ష కార్మిక సంఘాలు మరియు రైతు సంఘాల పిలుపు మేరకు, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా, ఏఐటియూసి బి.కొత్తకోట మండల సమితి అధ్వర్యంలో స్థానిక జ్యోతి చౌక్ నందు అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని, స్టీల్ ప్లాంట్ కు గనులను కేటాయించాలని, ఆంధ్ర రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలని,విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు అంటూ ప్లే కార్డులను చేతబట్టి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న లిభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు, తంబళ్లపల్లె నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి లులి మాట్లాడుతూబీ విశాఖపట్నంలోని ఉక్కు కర్మాగారానికి ప్రత్యేకించి గనులను ఏర్పాటు చేయాలని,విశాఖ ఉక్కు పునరుద్ధీకరణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోహదపడాలని, ప్రైవేటీకరణ ఆలోచనను ఉపసంహరించు కోవాలని లేనిపక్షంలో కలిసొచ్చే విద్యార్థి యువజన కార్మిక వర్గాలను ఏకం చేసి ఉద్యమాలు చేయుటకు సిద్ధమవుతావని తెలియజేశారు.విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అనే నినాదంతో 33 మంది విద్యార్థుల బలిదానంతో ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పడిన విశాఖ ఉక్కును బిజెపి సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేటీకరణ చేస్తామని చెప్పడం చాలా దుర్మార్గమని,ప్రైవేటీకరణ నిర్ణ యాన్ని విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.గత 10 ఏళ్ల కాలంలో మోడీ అనుసరిం చిన కార్పొరేట్ అనుకూల విధానాలు భారతదేశంలో పేదరికా న్ని పెంచిందని,నిరుద్యోగం పెద్దఎత్తున పెరిగిందని, అసమానతలు విపరీతంగా పెరిగి ప్రజల ఆదాయాలు పడిపోయాయని,రైతుల ఆత్మహత్యలు రెట్టింపయ్యాయని ఆవేదన చెందారు.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణలో భాగంగా విశాఖ ఉక్కు కర్మాగారానికి స్వంత గనులు కేటాయించకుండా తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ కు విభజన చట్టంలోని హామీలలో భాగంగా కడపలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.బంగ్లాదేశ్ ప్రజలు ఎలాంటి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారో, అలాంటి పరిస్థితులే భారతదేశంలో మోడీ ప్రభుత్వం సృష్టించిందని, దీనికి అదనంగా పరమత ద్వేషం పెరిగి కలిసిమెలిసి ఉండే ప్రజలమధ్య విద్వేషాలు సృష్టిస్తూ దేశాభివృద్ధికి మతోన్మాద విధానాలు ఆటంకంగా మారాయని తెలిపారు. నిత్యావసరాల ధరలు అదుపునకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఉపాధి కల్పించే ప్రభుత్వరంగ సంస్థల అమ్మకం ద్వారా ఆదాయం పొందాలనే దివాళాకోరు విధానాలు అమలుపరుస్తామని గొప్పగా చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు.కార్యక్రమంలోసిపిఐసీనియర్ నాయకులు ఎస్.బషీర్ ఏఐటీయూసీ మండల నాయకులు ఎం.అష్రఫ్ అలీ,ఎస్.తంబయ్య శెట్టి, ఎస్.జవహర్ బాబు, ఎమ్.గంగులప్ప,నరసింహులు,దుమ్ము.బాబు,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటి : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పిలుపునిచ్చారు. చిన్నమండెం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శ్రీధర్ చామకూరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు ఎంతమంది, పాఠశాలకు హాజరైన వారు ఎంతమంది అని ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య, పాఠశాలలో రోజువారి అమలు చేస్తున్న మెనూ వివరాలను, లెసన్ ప్రణాళికలు, టాయిలెట్స్ నిర్వహణలపై పాఠశాల హెడ్మాస్టర్ వై రమాదేవిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని గట్టుపై కూర్చొని విద్యార్థినులతో మమేకమై చదువుపై వారికి గల ఆసక్తి, పాఠశాలలో విద్యాబోధన తదితర అంశాలలో వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అమలు చేస్తున్న మెనూ నాణ్యతగా ఉందా లేదా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మెనూ నాణ్యత పై సంతృప్తి వ్యక్తం చేసిన విద్యార్థినిలు. ఈ సందర్భంగా విద్యార్థినిలు, ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలలో భోజనం చేసి మెనూ నాణ్యత జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పాఠశాలలో సమస్యల అడిగి తెలుసుకున్నారు. వాటిని సత్వరం పరిష్కరిసామని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. పాఠశాలకు ప్రహరీ గోడ లేదని, ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని, అలాగే తాగునీటి ఏర్పాటు కావాలని కలెక్టర్‌కు విన్నవించిన -5లో

సమ్మెకు సిద్ధమవుతున్న ప్రభుత్వ వైద్యులు

విశాలాంధ్ర-కడప : వైద్య శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ పొందాలన్నది వైద్య విద్యలో పట్టభద్రులైన ప్రతీ వైద్యుని లక్ష్యం మరియు ఆకాంక్ష. అయితే ఆర్థికకారణాలో లేక కొంతకాలం వైద్యవృత్తిలో అనుభవం పొంది తదుపరి మాస్టర్స్ డిగ్రీ చేరాలనే ఆలోచనతోనో అనేక మంది వైద్యులు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మూడు సంవత్సరాలు పనిచేసి సర్వీసు కోటాలో మాస్టర్స్ డిగ్రీ చేరాలని -5లో

చిలమకూరు పంపు ఆపరేటర్ సస్పెండ్

ప్రజాధనం రికవరీకి ఉత్తర్వులు- క్రిమినల్ కేసుల నమోదుకు కలెక్టర్ ఆదేశాలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని చిలమకూరు గ్రామపంచాయతీలో పంపు ఆపరేటర్‌గా (ఎన్ఎంఆర్) విధులు నిర్వహిస్తున్న ఆవుల రామకృష్ణను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీలో పంపు ఆపరేటర్‌గా పనిచేస్తూనే కాంట్రాక్టర్‌గా వ్యవహరించి అభివృద్ధి పనుల పేరిట సదరు పనులు చేయకుండానే పెద్ద మొత్తాల్లో ప్రజాధనాన్ని స్వాహా చేశారన్న అభియోగాలపై జమ్మలమడుగు, కడప డివిజనల్ పంచాయతీ అధికారుల సంయుక్త విచారణ నివేదిక నేపథ్యంలో తాజాగా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆవుల రామకృష్ణ, అతని సతీమణి పేరిట 35 పనులు చేసినట్లు రూపొందించిన తప్పుడు రికార్డులను విచారణలో అధికారులు గుర్తించారు. ఇందుకు సంబంధించి కలెక్టర్ ఉత్తర్వుల్లో రామకృష్ణ ద్వారా రూ.17లక్షలు రికవరీ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రామకృష్ణ తన సొంత స్థలంలో పంచాయతీ నిధుల ద్వారా ఏర్పాటు చేసిన బోరు బావిని స్వాధీన పరచు కోవాలని కలెక్టర్ -5లో

85జీవోను రద్దు చేయాలి

విశాలాంధ్ర– తొండూరు: ప్రభుత్వం విడుదల చేసిన జీవో 85ను వెంటనే రద్దు చేయాలని వైద్యులు అరిపుల్లా, రేష్మాలు కోరారు. ఈ జీవోను వ్యతిరేకిస్తూ మంగళవారం నిరసన వ్యక్తంచేశా రు. అనంతరం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ గొల్లపూడికి అధికారిక నోటీసు అందజేశారన్నారు. వారు మాట్లాడుతూ ఈ జీవోను అన్యా యంగా పరిగణించి, రేపటి నుండి ఆందోళనలు ప్రారంభిస్తామ న్నారు. జీవో 85 ద్వారా తమ మూడేళ్ల సర్వీసు అర్థం లేకుండా పోయిందన్నారు. గత రెండు నెలలుగా జీవో 85 రద్దు చేయమని అన్ని అధికారులకు,శాసనసభ్యులకు అర్జీలు సమర్పించిన ప్పటికీ, ఎటువంటి సమాధానం రాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మా జీవితాలను ప్రమాదంలో పెట్టి సేవలు అందించినప్పటికీ, ఇప్పుడు జీవో 85 ద్వారా పీజీ అవకాశాలు తగ్గించడం అన్యాయమన్నారు. ప్రభుత్వం జీవోను ఉపసంహరించుకోకపోతే దశలవారి ఉద్యమాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.

సైబర్ నేరగాళ్ల బారిన పడొద్దు: ఎస్ఐ

విశాలాంధ్ర–తొండూరు: సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తొండూరు ఎస్ఐ పెద్ద ఓబన్న తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ల వినియోగం పెరుగుతున్న కొద్ది సైబర్ నేరాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కువగా సైబర్ మోసాలకు సాధారణ ప్రజలు గురవుతున్నారని, ఆకర్షణీయ ఆఫర్ల వల వేసి సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తున్నా రని తెలిపా రు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ తమ బంధువులు,స్నేహితులు,అప్రమత్తంగా ఉండేలా అవగా హన కల్పిస్తూ బాధ్యతగా మెలగాలని సూచించారు.

భాగవత పఠనం ప్రారంభం

విశాలాంధ్ర–తొండూరు: తొండూరు మండలం భద్రంపల్లి గ్రామ సమీపంలో వెల సిన పురాతనకాలం నాటి తిరుమలేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం భాగవత పఠనం కార్యక్రమం ప్రారంభిం చారు. గ్రామస్థుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. లోక కల్యాణం కోసం, అలాగే సమృద్ధిగా వర్షాలు కురవాలని, అదే విధంగా ప్రజలు దరూ సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలతో సిరి సంపదల తో తులతూగాలని కోరుతూ ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకుని తిరుమలేశ్వరుడి అనుగ్రహం పొందాలని వారు కోరారు.

మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది: టీడీపీ

విశాలాంధ్ర–వేంపల్లి: వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రమాద వ శాత్తు మొగమూరు నదిలో పడి మృతి చెందిన మృతుల కుటుంబా లకు ప్రభుత్వం తరపున ఆర్థికం గా ఆదుకుంటామని తెలుగు యవత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవితేజా రెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వంశీ, రాజా మృతదేహాలను తెలుగు యవత రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి రవితేజా రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామ మునిరెడ్డి, టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ లు సందర్శించి, మృతుల కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనంలో వేంపల్లెకు చెందిన ఇద్దరు వ్యక్తులు చనిపోవడం చాలా బాధాకరమని చెప్పారు. ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి అందుబాటులో లేక పోవడం వలన ఆయన ఆదేశాల మేరకు తాను వచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు వేమ కుమార్, రజనీకాంత్ రెడ్డి, శివ కృష్ణారెడ్డి, మడక శ్రీనివాసులు, మహమ్మద్ ఇనయతుల్లా, దక్కా రమేష్ పాల్గొన్నారు.

అంబరాన్నంటిన వినాయకచవితి సంబరాలు

విశాలాంధ్ర – జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలోని నాగులకట్టలో కృతివినాయక సేవా కమిటీ ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షులు బాయిగడ్డ నరసింహులు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ మహా అన్నదానం కార్యక్రమాన్ని గోమడుగు రవి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. సుమారు గా 500 మంది భక్తులు అన్నదాన కార్యక్రమానికి హాజరు అయ్యారు. దాదాపు 08 రకాల వంటకాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షులు బాయిగడ్డ నరసింహులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా 6 రోజులపాటు నాగుల కట్టలో వినాయకచవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహి స్తున్నా మన్నారు . ప్రజలందరి కోసం మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. స్వామివారి నిమజ్జన కార్యక్రమం జరిగే 06వ రోజు అయిన 12వ తేదిన గురువారం రోజున స్వామివారి దగ్గర ఉంచిన వెండినాణెము ను, స్వామి వారి మెడను అలంకరించిన పవిత్రమైన కరెన్సీనోట్లమాలను, పవిత్ర హోమము వద్ద ఏర్పాటుచేసిన స్వామి వారి మహా ప్రసాదమైన ఒకలడ్డును లక్కీడ్రా ద్వారా మరొక లడ్డు ను వేలంపాట వేస్తామన్నారు. పట్టణ ప్రజ లందరూ కూడా ఈ కార్యక్ర మంలో విరివిగా పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులవుదు రని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో కృతి వినాయక సేవా కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యవసర సరుకులు

విజయవాడ వరద బాధితులకు అండగా ఉండేందుకు మరియా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను అందిస్తున్నట్లు మరియా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్. జి.ఏ అగస్టిన్ రాజ్ పేర్కొన్నారు. మంగళవారం జమ్మలమడుగు పట్టణంలోని మరియా చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం నందు 10 రకాల నిత్యవసర సర్కులను ప్యాకింగ్ కు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులకు ఆదుకునేందు కు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందు కు రావాలన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో 10 రకాల నిత్యవసర సరుకులను పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కే.సి పాములేటి, మంచాల పుష్పరాజు మరియు ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కుపై ప్రభుత్వం మౌనం వీడాలి

విశాలాంధ్ర – రాజంపేట: ఆంధ్రప్రదేశ్ ప్రజలు పోరాడి బలిదాన లతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీ కరణ ఆపాలని పూర్తి సామర్థ్యంతో పరిశ్రమ నడవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా కార్మిక సంఘాలు పిలుపుమేరకు మంగళవారం రాజంపేట బైపాస్ ఎన్టీఆర్ సర్కిల్లో ఏఐటియుసి సిఐటియు ఆధ్వర్యంలో రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెస్ రాయుడు, సిఐటియు జిల్లా కార్యదర్శి చిట్వేలు రవికుమార్ మాట్లాడుతూ కేంద్రం లో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ ఉక్కు పరిశ్రమ పరిస్థితి మరింత ఆందోళన కరంగా మారిందన్నారు. విశాఖ స్టీల్ దేశంలోనే నాణ్యమైనదిగా డిమాండ్ ఎక్కువగా ఉన్న స్టీల్ కావాలనే ఉత్పత్తి తగ్గించి కేంద్ర బీజేపీ విశాఖ ఉక్కు పరిశ్రమను నష్టాల్లోకి నెట్టి కార్పొరేట్ వారికి దారాదత్తం చేయాలని కుట్ర చేస్తుందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను పూర్తి సామర్థ్యంతో నడిపిం చడానికి తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల ముందు పూర్తి హామీ నిచ్చింది. తెలుగుదేశం ప్రభుత్వం మద్దతుతోనే కేంద్ర బీజేపీ ప్రభుత్వం నడుస్తున్నది. టీడీపీ, ఎన్డీఏ లో భాగస్వామ్యం గా ఉండి కూడా విశాఖ ఉక్కు పరిశ్రమను ఎం దుకు కూటమి ప్రభు త్వం కాపాడలేక పోతుందో చెప్పాలని ఇప్పటికైనా టీడీపీ నాయకత్వం కేంద్ర బీజేపీ పై ఒత్తిడి తెచ్చి విశాఖ స్టీలు కాపాడా లని. ఆంధ్ర రాష్ట్రంలోని పరిశ్రమల మణిహారమైన విశాఖ ఉక్కు పరిశ్రమను రక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఈ సికిందర్, ఏఐటీయూసీ నాయకులు నాగేశ్వరరావు, రమణ, సురేష్ పరమయ గారి సుబ్రహ్మణ్యం, నరసింహా, రాఘవేంద్ర, రవి, లోకేష్, ఆంజనేయులు, లింగన్న, రంగన్న, బలరాం, కృష్ణ, విఠోబా, సీఐటీయూ నాయకులు ప్రసాద్, రమణ, మల్లీ తదితరులు పాల్గొన్నారు.

సంజీవరాయునికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర – ఒంటిమిట్ట : అయోధ్యగా ఖ్యాతి గడించిన రామాలయం ఎదురుగా ఉన్న సంజీవరాయునికి అధికారులు మంగళ వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు. గజమాలతో శోభాయమానంగా అలంకరించారు. అర్చకు లు వేద మంత్రాలు మధ్య పూజలు నిర్వహించారు. దర్శనార్థం భక్తులను అనుమతించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

పొలంబడితో అధిక దిగుబడి

విశాలాంధ్ర–రామాపురం: మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉత్తమ వ్యవసాయ పద్ధతులు ఆచరించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చునని అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్ర నాయక్ పేర్కొన్నారు. మంగళవారం రామాపురం మండలంలోని గోపగుడి పల్లి పంచాయితీ గొల్లపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహిం చిన పొలంబడి కార్యక్రమానికి ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు పొలం బడి ఆవశ్యకతను తెలియజేశారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడకం ద్వారా అధిక పెట్టు బడి తగ్గించి ఎక్కువ దిగుబడి సాధించ వచ్చుని, వేరుశనగ పంటలో విత్తన శుద్ధి చేసు కోవడం ద్వారా నేల ద్వారా సంక్రమించే తెగుళ్లను నివారించవచ్చు న్నారు. అలాగే వేరుశనగ పొలం లో రసం పీల్చు పురుగుల నివారణకు వేప నూనె పిచికారి చేసు కోవాలని రైతులకు సూచించారు. ి. ఈ కార్యక్ర మం లో మండల వ్యవసాయ అధికారి నాగమణి ,రైతు సేవ కేంద్రం సిబ్బంది, పాల్గొన్నారు.

12. 13 తేదీలలో మండల స్థాయి క్రీడలు

మండలంలోని నీలకంఠరావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఈనెల 12. 13. తేదీలలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహి స్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ. మండల కోఆర్డినేటర్ పి.డి. నరేంద్ర కుమార్ రెడ్డిలు తెలిపారు. మండల స్థాయి క్రీడా పోటీల లకు ఈ నెల 12వ తేదీన యోగ,షటిల్ ,చెస్ ,అథెలిటిక్స్ మరియు 13వ తేదీన ఉదయం 9:30కు గంటలకు హాజరు కావాలన్నారు. అండర్14. అండర్ 17. పోటీల్లో బాల బాలికలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పాల్గొంటా రన్నారు. కబడ్డీ ,ఖో-ఖో ,వాలీ బాల్ క్రీడలూ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొంటారని అన్నారు.

వినాయకుల నిమజ్జనాలు

మండలంలోని కసిరెడ్డి గారి పల్లె పంచాయతీ కసిరెడ్డి గారి పల్లి . కడవకుటివాండ్ల పల్లి కొత్త రోడ్డు నారాయణపురం. గువ్వల చెరువు రామాపురం తదితర గ్రామాలలో మంగళవారం వినాయక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి, చెరువులలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మామిళ్ళపల్లి శివయ్య. ఏనుగుల సుధాకర్ .మామిళ్ల సాయి. ఏనుగుల ఉమా మహేశ్వర రవిశంకర్ తులసిరావు సిద్దయ్య చిట్టి రెడ్డయ్య రత్నమయ్య ఏనుగుల వెంకటసుబ్బయ్య చిన్నప్ప . మహిళలు.గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దళితులపై వైసిపి నేతల దాడి

బాధితులను పరామర్శించిన టిడిపి ఇన్‌చార్జి సుగవాసి

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట మండలం పులపుత్తూరు గ్రామానికి చెందిన కుంభగిరి వెంకటసుబ్బయ్య తన అన్న అయి నా ఎల్లయ్యను అగ్రకులాల వారు వినాయక నిమజ్జన సమ యంలో మా ఇండ్ల వద్ద నుండి వెళ్లారా అంటూ నిలదీయడంతో ఆ విషయాన్ని అగ్రకులాల వారిని ప్రశ్నించాడు. గత ఎన్నికల్లో వెంకటసుబ్బయ్య తెలుగుదేశం పార్టీ ఏజెంట్గా పని చేశాడని తమ మాట వినలేదని కక్ష పెట్టుకున్న వారు నాపై కక్ష సాధించేందుకు తామర చెరువు వద్ద అగ్రకులాలైన ప్రసాద్ రెడ్డి, వంశీ రెడ్డి, కార్తీక్ రాజు, రాజశేఖర్ రెడ్డి, శివకుమార్ రాజు, సుధీర్ రాజు, శ్రీనివాసులు రాజు లు విచక్షణ రహితంగా దాడి చేశారు. వారి నుండి తప్పించుకొని అడవి లోని రేణింతల పై నుంచి రాజంపేట మన్నూరు పోలీస్ స్టేషన్ కు చేరుకొని తల దాచు కున్నాను. ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు తెలపడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మన్నూరు సీఐ రామాంజనేయుడు, సిబ్బంది పరామర్శించి కేసు నమోదు చేశారు. ఈ విషయం తెలుసు కున్న తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం, గన్నే సుబ్బ నరసయ్య, గుగ్గిళ్ళ చంద్రమౌళి, తుపాకుల అశోక్, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్. వి. రమణ, సుబ్బరాయుడు,మేక వారి పల్లె రమణ పరామర్శించారు.

ఆప్కాస్ సిబ్బందికి వేతనాలు చెల్లించాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర- రాయచోటి : అన్నమయ్య జిల్లా మదనపల్లె ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రిలో పని చేస్తున్న అప్కాస్ సిబ్బంది పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే మంజూరు చేయాలని మంగళ వారం కలెక్టరేట్లోని ఏఓకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబ శివ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ల శ్రీనివాసు లు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మదనపల్లి ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రిలో దాదాపు 26 మంది అవుట్ సోర్సింగ్ (ఆప్కాస్) సిబ్బంది పనిచేస్తున్నారని వీరిలో నలుగురుకి 13 నెలలుగా, మరో 22 మందికి ఏడు నెలలుగా వేతనాలు రాలేద న్నారు. జీతాలు లేని కారణంగా కుటుంబం పోషణ, పిల్లల చదువు లు భారంగా మారాయన్నారు.పెండింగ్ వేత నాలు కోసం ఆసుపత్రి ఎదుట వారంరోజులుగా నిరసన చేస్తున్నా ఆసుపత్రి సూపరింటెం డెంట్ ఏమాత్రం స్పందించక పోవడం బాధాకరమన్నారు. కలెక్టర్ చొరవ తీసుకుని పెండింగ్ వేతనాలు ఇచ్చే విధంగా కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ నాయకులు వేణు గోపాల్ రెడ్డి, మురళి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల వ్యాను ఢీ.. వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర- యర్రగుంట్ల : మండల పరిధి లోని కదిరి వారిపల్లె క్రాస్ రోడ్డు వద్ద మంగళ వారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమా దంలో ఎర్రగుం ట్ల జీవన జ్యోతి పాఠశా లకు చెందిన వ్యాను ఢీకొనడంతో ద్విచక్రవా హ నంపై వెళుతున్న వ్యక్తి గాయాలపాల య్యాడు. ఈ సందర్భంగా 108కి సమాచారం ఇచ్చినప్పటికీ సకాలంలో ఘటనా స్థలానికి చేరుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఘటనా స్థలిని అర్బన్ పోలీసులతో పాటు ప్రొద్దుటూరు రవాణా శాఖ అధికారులు పరిశీలించారు. ఇదిలా ఉండగా గత కొన్ని మాసాల క్రితం వీరపునాయునిపల్లె మండలం ఎలంకూరుపల్లె గ్రామ సమీపంలో ఇదే పాఠశాలకు చెందిన వ్యాను బోల్తా పడిన ఘటనను ఈ ప్రాంత ప్రజలు గుర్తుచేస్తున్నారు. కండీషన్‌లో లేని వాహనాలు, డ్రైవింగ్ లైసెన్స్ కూడా లేని చోదకులతో విద్యార్థులను చేరవేస్తుండ డం ఆందోళన కలిగించే అంశం. ఈ పాఠశాల బస్సులపై విద్యార్థుల తల్లిదండ్రులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షించుకుందాం

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకుందాం

ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రె స్ (ఏఐటియుసి) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గోపవరం మండలం పి పి కుంట సర్కిల్ నందు జాతీయ రహదారి ఎన్‌హెచ్ 67 నందు రాస్తారోకో రహదారి దిగ్బంధం. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి (ఏఐటీయూసీ)

విశాలాంధ్ర - బద్వేలు : విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై ఏఐటియుసి రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా బద్వేల్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏఐటియుసి బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో కార్మికులతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ను అమ్మాలని దురుద్దేశాన్ని విడనాడాలని స్టీల్ ప్లాంట్ కి మరిన్ని గనులు కేటాయించి స్టీల్ ప్లాంట్ ను కాపాడాలని కేంద్ర ప్రభుత్వం .నిరంకుశంగా ఆంధ్రాలో ఉన్నటువంటి ఒకే ఒక భారీ పరిశ్రమ స్టీల్ ప్లాంట్ ని అమ్మాలని చూస్తే కార్మిక సంఘాలు చూస్తూ ఊరుకో అని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో మినీ లారీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు రవీంద్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎన్ మధు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేంద్ర గోపాల్ కారకార్మికులు పాల్గొన్నారు.

ఏరియా కార్యదర్శి పి.వి.రమణ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు విశాఖ ఉక్కును కట్టబెట్టే దిశగా ముమ్మరంగా ప్రయత్నం చేసే ఆలోచనను విరమించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ ఏరియా నాయకులు గూడూరు పెంచల య్య మం డల నాయకులు వెంకటయ్య ఓబులేసు గురయ్యా లచ్చుమ్మ పెంచలయ్య కిరణ్ సుప్రజా రాజేష్ పెంచలయ్య పాల్గొన్నారు.

రూ.2కోట్లు విరాళంపై జనసేన హర్షం

పరదల్లో ఇబ్బందిపడుతున్న ఏపీ, తెలంగాణా రాష్ట్ర ప్రజల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సీఎం సహాయనిధికి చేరో కోటి రూపాయలు ఇవ్వడంపై జనసేన నేతలు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఆపార్టీ కార్యా లయంలో బద్వేలు నియోజక వర్గ సమన్వ యకర్త బసవి రమేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమే ష్ మాట్లాడుతూ ఒక రాష్ట్రానికి ఉప ముఖ్య మంత్రిగా ఉండి సొంత నిధులు ఇవ్వ డం ఎంతో దయార్ధ హృదయం ఉంటేనే చేయగలుగుతారని నిత్యం దేశం,రాష్ట్రం , ప్రజల కోసం ఆలోచించే ఏకైక వ్యక్తి కొణిదెల పవన్ కళ్యాణ్ అన్నారు. వైసీపీ నాయకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని, దో చుకున్న ప్రతి రూపాయిని తీసి ప్రజల ముందు పెడతామన్నారు. ఈసమావేశం లో అనిల్ కుమార్ వెంకటసుబ్బయ్య సురేంద్ర ఆదినారాయణ పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ అడ్డుకుంటాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకర ణ చేయడాన్ని విరమిం చుకోవాలని మంగళవారం ఏఐటియుసి, సిఐటియు అఖిల పక్ష కార్మిక సంఘాల నాయకులు తుమ్మల రాధాకృష్ణ, సిహెచ్ చంద్ర శేఖర్ అధ్వర్యంలో టోల్ గేట్ గాంధీ విగ్రహం సమీపంలోని జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 వేలకోట్ల పెట్టుబడికి 58 వేలకోట్ల డివిడెండ్ చెల్లించిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రయివేటీకరణ చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని తీవ్రంగా విమర్శించారు. శాంతియుతంగా రాస్తారోకో చేస్తున్న అఖిల పక్షం నాయకులను పోలీస్ అర్బన్ సిఐ హెమసుందర్ వారి సిబ్బంది అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించి సొంత పూచీ కత్తుపై విడుదల చేశారు. అఖల పక్షం నాయకులు పోకూరు మురళి,డి రాజశేఖర్, చెన్నూరు బాలసుబ్రమణ్యం, సత్యం, అంగన్ వాడి నాయకు రాల్లు సంధ్యాల సరోజమ్మ, నిర్మల, జయలక్ష్మి, శ్యామల, మోడి సుబ్బరామయ్య, ఆర్ వెంకటేష్, కేశవులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో సత్తా చాటిన క్రీడాకారులు

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : ఉత్తర ప్రదేశ్ ఆగ్రా నందు జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీల లో పోరుమా మిల్ల క్రీడాకారు లు ఇద్దరు జాతీ య స్థాయి తైక్వాండో పోటీలలో కాంస్య పతకాలు సాధించారని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు. సబ్ జూనియర్స్ 21కేజీల విభాగంలో నదీశ్ కాంస్య పతకం జూని యర్స్ విభాగంలో సాయి కృష్ణ తేజ కాం స్య పతకం సాధించినారు. వీరికి కడప జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ శివ శంకర్ రెడ్డి, కోచ్ సుభాష్ ఉస్మాన్ అభినందిం చారని మాస్టర్ తెలియజేశారు.

విజయజ్యోతికి ఘన సన్మానం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలుగా విజయ జ్యోతిని పార్టీ అధిష్ఠానవర్గం నియమించిన సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిమండలం విజయ్ సుశీల్ కుమార్ వారి నివాసంలో కలిసి సన్మానించడం జరిగింది. జిల్లా అధ్యక్షురాలు ఎన్నికైన విజయ జ్యోతి మాట్లాడుతూ కడప జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానని మాట్లాడటం జరిగింది.

రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : రోడ్డు భద్రత నియమాలను ఆటో డ్రైవర్ల అందరూ పాటిం చాలని జమ్మలమడుగు అర్బన్ సిఐ లింగప్ప పేర్కొన్నారు. మంగళవారం జమ్మలమడుగు పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ నందు ఆటో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ లింగప్ప మాట్లాడుతూ ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలన్నా రు. ప్రతి ఒక్క ఆటో కార్మికుడు రికార్డులన్నీ తమ వద్ద ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్సైలు కల్పన, రామకృష్ణ, పోలీస్ సిబ్బంది ,ఆటో కార్మికులు పాల్గొన్నారు.

నిమజ్జనం ప్రాంతాలల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-వేంపల్లి: వినాయక చవితి పర్వదినం సందర్భంగా నిర్వహించే గణేష్ నిమజ్జనం ప్రాంతాలల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి కోరారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనం సందర్భంగా లో అనేక చోట్ల అపశ్రుతులు చోటు చేసుకోవడం బాధాకరమ న్నారు. సోమవారం కడప జిల్లా,కమలాపురం నియోజకవర్గం వీరపునాయుని పల్లి మండలం పాలగిరి గ్రామం వద్ద మొగమూరు ఏటిలో పడి వేంపల్లి గ్రామానికి చెందిన 38 ఏళ్ల బేల్దారి రాజా,25 ఏళ్ల ట్రాక్టర్ డ్రైవర్ వంశీ మృతి చెందారు అదేవిధంగా పులివెందుల నియోజకవర్గం చక్రాయ పేట మండలం, ఆంజనేయపురం గ్రామానికి చెందిన 17 ఏళ్ల ఇంటర్ విద్యార్థి పోలేపల్లి గౌతం కాలేటి వాగులో నిమజ్జనం పూర్తి చేసుకొని తిరుగు ప్రయాణంలో నేర్సుపల్లి క్రాస్ వద్ద ట్రాక్టర్ మీదనుండి క్రిందపడి చనిపోయాడు. ఆదిత్య అనే వ్యక్తికి గాయాలయ్యాయని తెలిపారు. తిరుపతి జిల్లా, వాకాడు మం డలం నాయుడుపేట గ్రామ ప్రజలు సముద్రంలో వినాయక నిమజ్జనం చేస్తుం డగా 22 ఏళ్ల ఫయాజ్,మునిరాజా ,మరొక వ్యక్తి సముద్రంలో గల్లంతయ్యారు.ఫయాజ్ శవం కూడా దొరికిందన్నా రు. ఇలాంటి దురదృష్ట కర సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయని వెల్లడించారు. ఇంకా వారం రోజుల పాటు నిమజ్జనం కార్యక్రమాలు కొన సాగుతాయి.తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ఎక్కువ ప్రమాదాలు చోటుచేసుకోవచ్చు అన్నారు. కాబట్టి వినాయక నిమజ్జనం సందర్భంగా అటు కార్యక్రమం నిర్వాహకులు,ఇటు పోలీసు లు తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర-కలసపాడు : మండల కేంద్రమైన కలస పాడులోని వినాయక నగర్ లో వున్న త్రాగునీరు మోటారు కాలిపోయి ఇప్పటికి పదిరోజులు అవుతున్నప్ప టికి అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వినాయకనగర్ లో 70 కుటుంబాలు నివాసం ఉంటున్నారు. వీరికి ఇదే వీధిలో వినాయక స్వామి గుడి దగ్గర గతంలో ఏర్పాటుచేసిన త్రాగునీటిమోటారు ద్వారానీరు తెచ్చుకుని త్రాగేవారు కాని ఆ మోటారు కాలిపోయి ఇప్పటికి 10 రోజు లు అవుతున్నా పట్టించుకోకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మోటారు మరమ్మతులు కోసం మోటారు తీసి కూడా 5 రోజు లు అవుతున్నా ఇంతవరకు బిగించకపోవడంతో త్రాగునీరు కోసం వినాయక నగర్ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున ఇప్పటికైన అధికారులు స్పందించి త్రాగునీటి సమస్యపరిష్కరించాలని కోరుతున్నా రు. ఈ విషయం పై యం పి డి ఒ మహబూబీని వివరణ అడుగగా రెండురోజుల్లో త్రాగునీరు మోటారు కు మరమ్మతులు చేసి బిగిస్తామన్నారు.

హైరిస్క్ గర్భవతులను గుర్తించండి

విశాలాంధ్ర - ఖాజీపేట : మండల పరిధి లోని గ్రామాల లో హై రిస్క్ గర్భవతులను గుర్తించడం తో పాటు మాత, శిశు మర ణాలను అరికట్ట వలసిందిగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ముబీన్ పేర్కొన్నారు.. ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రెండవ రోజు జరుగుతున్న ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ సురక్షిత ప్రోగ్రామ్ డాక్టర్ ఎస్ ముబీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముబీన్ మాట్లాడుతూ మండలంలోని గర్భిణీ స్త్రీలను గుర్తించి 12 వారాలు నమోదు ప్రాధాన్యత గురించి గర్భిణీ స్త్రీ లకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముబీన్ ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం హెల్త్ సూపర్వై జర్, కృష్ణప్రియ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్. స్వర్ణ లత, స్టాఫ్ నర్స్ సుప్రజ, లావణ్య, లక్ష్మి, లక్ష్మి కాంతమ్మ, ఫార్మ సీ ఆఫీసర్, కేశవయ్య, ల్యాబ్ టెక్నీషియన్ దుర్గాప్రసాద్, వెంకటసుబ్బమ్మ సుజాత పాల్గొన్నారు.

కోలాహలంగా గణనాథుని నిమజ్జనం

విశాలాంధ్ర- గాలివీడు: మండలవ్యాప్తంగా నాలుగు రోజుల పాటు భక్తుల నుంచి విశేష పూజలందుకున్న విఘ్ననాయకుడు మంగళవారం గంగమ్మ ఒడికి చేరు కున్నాడు. గణేష్ నిమర్జనోత్సవం సందర్భంగా పట్టణం లోని బస్టాండ్,గేటు నాలుగురోడ్ల కూడళ్ల వద్ద మధ్యా హ్నం నుంచి కోలాహలం మొదల య్యింది.వాడవాడలా కొలువుదీరిన గణేష్ విగ్రహాలు డప్పులు, మేళతాళాలు, గానా భజంత్రీలు,బాణసంచా పేలుళ్ల నడుమ బారులు తీరిన భక్తులు గణనాథునికి నీరా జనాలర్పించారు. వెలిగల్లు జలాశయంలో ఈఏడు విగ్ర హ నిమర్జనానికి అనుమతులు లేకపోవడంతో చుట్టు పక్కల ప్రాంతాల్లోని చెరువుల్లో గణేష్ నిమర్జనం చేశారు.

చేనేత సిల్క్ ఉత్పత్తుల అమ్మకాలకు ప్రోత్సాహకం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చేనేత సిల్క్ ఉత్పత్తుల అమ్మకాలకు ప్రోత్సహించడానికి చేనేత జౌళి శాఖ మంగళగిరి వారి ఆధ్వర్యంలో ఈ నెల 13 మరియు14 వ తేదీలలో విజయవాడలోని శేష సాయి కళ్యాణ మండ పం, ఎంజీ రోడ్డు నందు బయ్యర్స్ సెల్లర్స్ మీట్ నిర్వహి స్తున్నారని అన్నమయ్య జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి య. శ్రీదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రదర్శనలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి చేనేత సిల్క్ సహకార సంఘములు, మాస్టర్ వీవర్స్ మరియు చేనేత కళాకారుల ఉత్పత్తులను ప్రదర్శించడం జరుగు తుందన్నారు. వస్త్ర వ్యాపారులు, షాపింగ్ మాల్స్ యజ మానులు టెంపుల్ సప్లయర్స్ ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలన్నారు.

వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్సీ భరోసా

విశాలాంధ్ర-పులివెందుల: విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాలల్లో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి మంగళవారం పర్యటించారు. అక్కడ బాధితులకు నిత్యావసరాలను కూడా ఆయన పంపిణీ చేశారు. అంతేకాదు బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందంటూ భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాలు మేరకు ,విజయవాడ 05వ డివిజన్ క్రీస్తు రాజపురం లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి మరణించిన కుటుంబాలను పరామర్శించి బాధితులు ఏ ఒక్కరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదంటూ వారికి ధైర్యం చెప్పారు.జరిగిన నష్టాన్ని మరియు ప్రభుత్వ సహాయక చర్యలు గురించి ప్రజలను అడిగి తెలుసుకుని వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని శాసనమండలి సభ్యులు రామ గోపాల్ రెడ్డి హామీనిచ్చారు. వరద బాధితులకు నిత్యావ సర సరుకులు పంపిణి, కలుషిత వాతావరణంలో వున్న ప్రజలకు నిత్యం వైద్య సదుపాయాలు కల్పించేటట్లు ఆదేశించడం,వరదల్లో సర్వం కోల్పోయిన కుటుంబాలను పరామర్శించారు, విజయవాడ వరదబాధి తుల సహాయా ర్థం పులివెందులకు చెందిన పలువురు దాతలు ఇచ్చిన 5 లక్షల రూపాయల చెక్కులను ,డీడీ లను ఈ రోజు విజయ వాడలో రాష్ట్ర విద్యాశాఖా నారా లోకేష్‌కు అందజేశారు. వరద సాయం అందించడంలో ఎన్డీయే ప్రభుత్వం చూపిన చొరవ పట్ల ప్రజానీకం హర్షిస్తోందన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాజంపేట పట్ట ణంలో ఈ నెల 27,28,29వ తేదీలలో రాజంపేట పట్టణం నందు నిర్వహించే అఖిల భారత విద్యార్థి సమాఖ్య అన్నమయ్య జిల్లా నిర్మాణ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుపులేటి కోటేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షులు ప్రశాంత్ లు తెలిపారు. మంగళవారం రాయ చోటి పట్టణంలో మహా సభలకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేయడం జరిగింది. పలు సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలకు రాజం పేటకు జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు తరలివచ్చి ఈ నిర్మాణ మహాసభలలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు లోకేష్ రఘుపతి వంశీ నారాయణ శ్రీకాంత్ ధన కుమార్ రెడ్డి కుమార్ నాగేంద్ర పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరించొద్దు:-ఏఐటీయూసీ

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరించొద్దం టూ ఏఐటీయూసీ రాష్ట్ర వ్యా ప్త ఆందోళన పిలుపులో భాగంగా మంగళవా రం నాడు పట్టణ అధ్యక్షులు వై.హరి ఆధ్వర్యంలో స్థానిక వాసవి సర్కిల్ నందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారంకై అక్కడి ప్రజలు 26వేల ఎకరాలను ఉచితంగా నాటి పాలకులకు ఇచ్చారన్నారు. నాటి నుంచి నేటి వరకు వేల కోట్ల టర్నోవర్‌తో లాభాల బాటలో నడుస్తున్న విశాఖ ఉక్కు పరిశ్రమపై ఆదాని కన్ను పడిందన్నారు. ఎన్నికల ముందు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటు పరం కాకుండా అడ్డుకుంటామని రాష్ట్రంలోని కూటమి నాయకులు నాడు హామీలు గుప్పిచ్చి రాష్ట్రంలో గద్దెనెక్కిన 3మాసాలు దాటినా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటు పరం కాకుండా కాపాడటం లేదని ఈ దశలో ఏఐటీయూసీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు ఆందోళనలు చేపడుతున్నద న్నారు. రాష్ట్రానికి గుండె కాయలాంటి విశాఖ ఉక్కు కర్మాగారం సెయిల్ ఆధ్వర్యంలో నడపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ భవిష్యత్తు పోరాటాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ నాయకులు నూర్ బాషా, హుస్సేన్ బాష, సుబ్బయ్య, షరీఫ్, నాగరాజు, సురేష్ఖ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గణనాథుని ఊరేగింపు

విశాలాంధ్ర-సిద్దవటం : మండలంలోని మాధవరం-1 గ్రామంలో వెలసిన శ్రీ బద్రావతి భావనారాయణ స్వామి ఆలయ సన్నిధిలో వినాయక చవితి పండుగను పురస్కరిం చుకొని ఏర్పాటుచేసిన ఘననాథునికి నాలుగు రోజులుగా విశేష పూజలు జరిగాయి. మంగళవారం నిమజ్జన కార్యక్రమం ఎంతో వైభవంగా ముగిసింది. గణ నాథుని మేళ తాళాలు,బాణా సంచారాల మధ్య పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగిస్తూ మండలం లోని పెన్నా నదిలో నిమజ్జనం చేశారు.ఈ నిమజ్జన వేడుకల్లో ప్రజలు,భక్తులు పాల్గొని గణనాథునికి కాయ కర్పూరాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ ఊరేగింపు కార్యక్రమంలో చిన్నా పెద్దా తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాలతో చిందులు వేశారు. నాలుగు రోజులుగా పూజలు అందుకున్న స్వామివారి లడ్డూను లక్కీ డీప్ ద్వారా ద్రా తీశారు. ఈ లక్కీ డీప్ లో ఒక్కొ క్కరు 100 రూపాయలు చొప్పున 145 మంది చెల్లించారు. అందులో 143 వ నెంబర్ లక్కి డిప్ ద్వారా శంకరాపు నరేష్ స్వామి వారి లడ్డూను కైవసం చేసు కున్నా రు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయన కు పూలమాల వేసి అభినందించి వినాయ కుడి లడ్డు ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గణేష్ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బొజ్జ గణపయ్య లడ్డు వేలం పాట

సిద్దవటం మండలంలో పి కొత్తపల్లి గ్రామంలో 19 వ సంవ త్సర వినాయక చవితి వార్షికోత్సవంలో భాగంగా గ్రామంలో వేడుకలు ఘనంగా ముగిసాయి ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వినాయ కుని లడ్డు వేలం పాట నిర్వహించారు కొత్తపల్లి గ్రామానికి చెందిన గణనాథుడు భక్తుడు బత్తల గంగయ్య 27 వేల రూపాయలకు స్వామివారి ప్రసాదం దక్కించుకున్నారు. గ్రామంలో ఎటు చూసిన పండుగ సందడి బంధుమిత్రుల తో కొత్తపల్లి గ్రామం కొత్త కాంతులతో కళకళలాడింది.

ఆలోచనలను గుర్తిస్తే ప్రాణాలు నిలబెట్టవచ్చు

విశాలాంధ్ర-పులివెందుల: ఆత్మహత్య ఆలోచనతో ఉన్నవారిని కొన్ని లక్షణాలను బట్టి ముందే గుర్తించవచ్చు ప్రముఖ మాన సిక వైద్యులు భాగ్యారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మహ త్య యత్నాలను సకాలంలో గుర్తించి కౌన్సె లింగ్, మందులు ఇవ్వడం ద్వారా ఆ ఆలోచనల నుంచి బయటకు తీసుకురా వచ్చని తెలిపారు. కొంతమంది ఆత్మహత్య చేసుకుంటూ వీడియోలు తీసుకుంటున్నా రని ఇది ఆ తరహా ఆలోచనలను కలిగిన వారిని మరింత ప్రేరేపితం చేస్తుందన్నారు. ఏదైనా ఇబ్బందితో బాధపడుతున్నవాళ్లు తమ సమస్యను మరొకరితో షేర్ చేసు కోవాలన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందన్నారు. ఆత్మహత్యలు, వాటిని అరికట్టేందుకు ఉన్న మార్గాలపై అవగాహన కలిగి ఉంటే చాలా వరకు వీటిని తగ్గించవచ్చని వెల్లడించారు.

వాహనం ఢీకొని వ్యక్తి గాయాలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండలం శెట్టిగుం ట గ్రామపంచా యితీ పరిధిలోని జ్యోతికాలనీ సమీ పంలో మంగళ వా రం మధ్యాహ్నం 716 నెంబర్ గల కడప రేణిగుంట జాతీ య రహదారిపై మోటార్ బైక్ మీద వెలు తున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తలకు బలమైన దెబ్బ తగిలి అధికంగా రక్తస్రావం జరిగి పరిస్థితి విష మించడంతో స్థానికుల సహాయంతో రేణి గుంట సమీ పంలోని అమర కార్పోరేట్ ఆస్పత్రికి తర లించారు. పూర్తి వివరాలు తెలియరావాల్సి ఉంది. గాయాలకు గురైన వ్యక్తి పరిస్థితి విషమం గా ఉన్నట్లు సమాచారం.

విశాఖ ఉక్కుపై ప్రభుత్వాల దోబూచులాట

విశాలాంధ్ర -కమలాపురం : విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్ప డాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమర్ధించు కోవడం తెలుగు ప్రజల మనోభావాలను తాకట్టు పెట్టడమేనని ఏఐటీయూసీ ఏరియా అధ్యక్ష కార్యదర్శులు డి రాణి పి చంద్రశేఖర్ లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం నాడు స్థానిక కమలాపురంలోని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు ఏ ఐ టి యు సి, ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి జి నాగేశ్వర రావు మండల కార్యదర్శి వరప్రసాద్ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి అమ్ములు ఏఐటీయూసీ ఏరియా కార్యవర్గ సభ్యులు భారతి నాగలక్ష్మి తులసి డి డి కె ఎస్ నాయకులు సుబ్బయ్య పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై అపోహలు వీడండి

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: ప్రపంచ ఆత్మ హత్య నివారణ దినోత్సవం సంధర్భంగా స్థానిక జిల్లా ఏరి యా ఆసుపత్రి సూపరిండెంట్ ఆనంద్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ర్యాలీని జిల్లా కో-ఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ అధికారిణి డాక్టర్ హైమాదేవి ప్రారంభించారు. అనంతరం డాక్టర్ హైమాదేవి మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు కొత్త మార్పులు వస్తున్నాయి, రకరకాల సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది దీని మూలంగా మనిషిలో భయం ఏర్పడి ఆత్మహత్య లకు పాల్పడుతున్న దుస్థితి ఏర్పడుతున్నదని అన్నారు. ఎవరయి న డిప్రెషన్‌లో ఉంటే వారిని గుర్తించి తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం మూలంగా ఆత్మహత్యలు నివారించగల వారం అన్నారు. ర్యాలీ జిల్లా ఆసుపత్రి నుండి బయలుదేరి హెూలిస్టిక్ ఆసుపత్రి వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లా ఆసుపత్రి సిబ్బందితో పాటు పట్టణంలోని పారా మెడికల్, కళాశాలల విద్యార్థినిలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

జాబ్ మేళలో పాల్గొన్న విద్యార్థులు

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కడప జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగావ కాశాలు కల్పించుటకు గాను చేపడుతున్న జాబ్ మేళలో భాగంగా ప్రొద్దుటూరు పట్టణంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల నందు జాబ్ మేళ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ అశోక్ బాబు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతి నెలలో జాబ్ మేళ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో జాబ్ మేళ నిర్వహించడం జరుగుతుందని, మీ విద్యార్హతలకు అనుగుణంగా ఈ జాబ్ మేళకు హాజరై మీకు నచ్చిన ఉద్యోగంలో స్థిరపడాలని అన్నారు. నిరుద్యోగ యువతి యువకులకు ప్రభుత్వం జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ అవకాశా లు కల్పిస్తుందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళాలో రిలయన్స్ రిటైల్ లిమిటెడ్, ఎబిల్‌డిక్సన్, అమెజాన్ కంపెనీలు పాల్గొన్నాయని, ఈ జాబ్ మేళాకు 88 నిరుద్యోగ యువత పాల్గొనగా 36మంది సెలక్ట్ అయ్యారని తెలిపారు.

గర్భిణీలకు భోజన వసతి ఏర్పాటు

విశాలాంధ్ర–కొండాపురం: కొండాపురం లోని ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీలకు రెడ్డి కమ్యూనిటి డెవలప్‌మెంట్ సొసైటీ జాతీయ అధ్యక్షులు ఒంటెద్దు రామ లింగారెడ్డి ఆధ్వర్యంలో భోజ నం వసతి ఏర్పాటుచేశారు. ప్రతి నెల వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి వచ్చే గర్భిణీల కోసం ప్రతి నెల రెడ్డి కమ్యూనిటి డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో దాత సహకారంతో భోజనం వసతి కల్పిస్తున్నారు. మంగళవారం రోజు చాపాడు మండలం నరహరిపురం గ్రామానికి చెం దిన నందిమండలం సోమ సుబ్బారెడ్డి సహకారంతో భోజనం ఏర్పాటుచేశారు. ప్రభుత్వ వైద్యురాలు సుజాత, ఆసుపత్రి సీనియర్ అసిస్టెంట్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల భోజనం ఏర్పాటుచేయడం చాలా గొప్ప విశయం అని అభినందనలు తెలియజేశారు.

... విద్యను అభ్యసించాలి

(మొదటి పేజీ తరువాయి) విద్యార్థినిలు. ఉపాధి హామీ క్రింద ప్రహరీ గోడ కొరకు ప్రతిపాదనలు ఇచ్చామని, ఇంకనూ మంజూరు కాలేదని కలెక్టరుకు వివరించిన పాఠశాల హెడ్మాస్టర్, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకుంటామని, ప్రత్యేక నిధులతో తాగునీటి కొరకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేస్తామని విద్యార్థినులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ మేరకు నేడే సర్వేయర్‌తో పాఠశాల ప్రహరీ గోడకు సంబంధించి కొలతలు వేయించాలని ఆదేశాలు జారీచేశారు. సమస్యలపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ తీరుపై విద్యార్థినిలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

మాదకద్రవ్యాలు వాడకంతో యువత తప్పుదారి:డీఎస్పీ

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: మాదకద్రవ్యాలు వాడటం వల్ల యువత తప్పుదారి పడుతున్నారని డీఎస్పీ భక్తవత్సలం నాయుడు పేర్కొన్నారు. కడప జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యం లో జరుగుతున్నటువంటి మాదకద్రవ్యాల పక్షోత్సవాలలో భాగంగా రెండవ రోజు స్థానిక వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో వికసిత ఫౌండేషన్ శూలం అక్కిదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ భక్తవత్సలం నాయుడు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడిన యువతి, యువకులు చదువును నిర్లక్ష్యం చేస్తూ ఉన్నత లక్ష్యాలను చేరుకోలేక పోతున్నారని అన్నారు. ఐసిడిసి పీడీ శ్రీ లక్ష్మి మాట్లాడుతూ యువత డ్రగ్స్, మత్తు, మాదకద్రవ్యాలకు అలవాటు పడి అనారోగ్య సమస్యల బారినపడి ఆర్థిక ఇబ్బందులకు గురై చదువుకు దూరమౌతున్నారని అన్నారు. మధ్యాహ్నం నుండి వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ వెంకటరాముడు, డాక్టర్ నాగార్జున పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ యువత వారి వారి కుటుంబ ఆర్థిక సమస్యలను దృష్టి లో ఉంచుకొని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అంతేకాకుండా ఒకవేళ ఇప్పటికే మాదక ద్రవ్యాలకు అలవాటు పడి వాటి ఉపశమనం కొరకు ప్రభుత్వం తరపున ఉచితం గానే కడప రిమ్స్ నందు కౌన్సిలింగ్ మరియు పునరా వాసా కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. మాదక ద్రవ్యాల నిర్మూలించడం కొరకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టార్ ఫౌండేషన్ సిరాజ్, ప్రిన్సిపల్ సిద్ధేశ్వరరావు, భువనేశ్వర్ రెడ్డి, రామాంజనేయరెడ్డి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు జూటూరు విజయకుమార్, ప్రేమ్‌కుమార్, అశోక్, సుబ్బయ్య, ఎన్ఎస్ఎస్ అధికారులు, హెచ్ఓడీలు, ఉపాధ్యాయ బృందం పెద్దఎత్తున పాల్గొన్నారు.

కుందూ, పెన్నా నుండి నీళ్లు ఎవరికోసం విడుదల చేస్తున్నారు

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: కుందూ, పెన్నా నదుల నుండి ఎవరికోసం నీళ్లు విడుదల చేస్తున్నారో అర్థం కావడం లేదని, రాయలసీమలో పల్లెలు కొన్ని ఈ నీళ్ల ఇబ్బందులు ఎదుర్కొంటు ఉన్నాయని, దీనికి కారణం నెల్లూరు సోమశీల కోసం మాత్రమే నీటి విడుదల చేస్తున్నారని అనిపిస్తుందని, ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం ఈ విశయంలో రాయలసీమ పల్లెలను ముంచడం తగదని రాయలసీమ రైతుల పొలాలను ముంచడం సరికాదని, రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్ రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ కుందూ పెన్నా నీళ్ల వల్ల కడప-కర్నూలు జిల్లా ప్రజలు వారి ఊర్లలో బ్రిడ్జిలపైన నీళ్లు పొంగి పొర్లిప్రవహిస్తున్నాయని, ఇంకా నీళ్లు పెంచుతామని అధికారులు చెబుతున్నారు అని, పెద్దముడియం, రాజుపాళెం మండలాల్లో మరియు జమ్మలమడుగు మండలంలోని కొన్ని పల్లెలు వారి పొలాలకు నీళ్లు అందుకున్న కూడ, నెల్లూరు కోసం రైతులు ఇబ్బంది పడుతు ఉన్నారని, అసలు రాయలసీమ పల్లెలకు, నెల్లూరుకు సోమశీలకు సంబంధం ఏమిటో అర్థం కావడం లేదని తెలిపారు. కడప, కర్నూల్ నాయకులు నెల్లూరు మంత్రుల చేతిలో ఇరుక్కుపోయారని, వారికి వారి సొంత జిల్లాల గురించి మాట్లాడే ధైర్యం లేదని, సోమశీలకు పోయే ప్రతి నీటి బొట్టు రాయలసీమ ఖాతాలో కేంద్రంలోని కనీస సృహ రాయలసీమ నాయకులకు లేదని ఈ సంధర్భంగా ఆయన తెలిపారు.

వినాయకునికి పూజలు

విశాలాంధ్ర -సుండుపల్లె: మండలంలోని సుండుపల్లి గ్రామపంచాయతీ రెడ్డ చెరువు, కొత్త వడ్డేపల్లిల మార్గంలో ఉన్న పెండ్లి గుండ్లలో వెలసిన దక్షిణము ఒక వినాయకునికి భక్తు లు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దక్షిణ ముఖ వినాయకుడిని దర్శించుకుంటే పెళ్లిళ్లు అవుతా యని ఇక్కడ ప్రజలు నమ్ముతారు. అందులో భాగంగా ప్రతేక పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టారు మొక్కులు తీర్చుకున్నారు.

..ఆపరేటర్ సస్పెండ్

(మొదటి పేజీ తరువాయి) ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలో పనిచేస్తూ నెలకు రూ. 14వేల వంతున ఐదేళ్ల పాటు రామకృష్ణ తీసుకున్న వేతనాల మొత్తాన్ని కూడా రికవరీ చేయా లని కలెక్టర్ అధికారులకు జారీచేసిన ఉత్తర్వుల్లో ఆదేశిం చారు. అంతేకాకుండా పంచాయతీలో అవక తవకలకు పాల్పడి ప్రజాధనాన్ని అడ్డగోలుగా సొం తం చేసుకున్న ఆవుల రామకృష్ణపై క్రిమినల్ చర్య లకు కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఉత్తర్వులపై స్థానిక ఎంపిటీసీ సభ్యులు నవీన్‌కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ విచారణకు సహకరిం చిన స్థాని క ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డికి ఎంపిటీసీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇతర అధికారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

సమ్మెకు సిద్ధమవుతున్న ప్రభుత్వ వైద్యులు

(మొదటి పేజీ తరువాయి) నిర్ణయించుకుంటూ వుంటారు. ప్రభుత్వం కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యుల కొరత ఏర్పడకుండా ఈ విధానాన్ని ప్రోత్సహిస్తూ వచ్చింది. అనుభవం పొందినతర్వాత మాస్టర్స్ డిగ్రీ చేస్తున్న వారు అత్యంత ప్రతిభ కలిగివుంటారన్నది కళాశాల వర్గాలలో తరచు వినిపించేమాట. అయితే ఏ కారణంచేతనో సర్వీసు వైద్యుల కోటాకు గండికొడుతూ గత ప్రభుత్వం జి.ఓ. నెంబర్ 85 విడుదలచేయడం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులలో కలకలం రేపింది. భయంకరమైన కోవిడ్ మహమ్మారిని ఎదుర్కోవటానికి తమ ప్రాణాలను పణంగాపెట్టి సేవలందించామని అయినప్పటికి ప్రభుత్వం కక్షపూరితంగా తమ అవకాశాలకు గండి కొట్టిందని అప్పటి మరియు ఇప్పటి ముఖ్యమంత్రులకు, మంత్రులకు, రాష్ట్రప్రభుత్వ ఉన్నతాధికారులకు పలు మార్లు విన్నవించుకున్నప్పటికీ స్పందించని కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం ఇచ్చిన పిలుపుమేరకు నల్లబ్యాడ్జీలు దరించి విధులకు హాజరవడం జరుగుతోందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టరు కోటపాటి రాఘవేంద్ర తెలియ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి ఈ రోజువిడుదలైన నీట్ పి.జి నోటిఫికేషన్ రద్దుచేయాలని లేనిపక్షంతో తమ సమ్మెను ఉధృతం చేస్తూ ఈ నెల 13 వ తేదినుండి అత్యవసర సర్వీసులు మినహాయించి అన్ని రోజువారీ రిపోర్టింగులు, అధికారిక సమాచార సేవలు నిలిపివేస్తామని, 15 వ తేదీ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ముట్టడి చేస్తామని, 16 వ తేదీన నిరవధిక నిరాహార దీక్షకు పూనుకుంటామని ఆయన తెలియచేశారు. ఇన్నాళ్లు తమసేవలు వినియోగించుకున్న ప్రభుత్వం బేషరతుగా జి.ఓ ను ఉపసంహరించుకుని తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

డీఈఓ కార్యాలయం సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : మద్యం తాగి ఉపాధ్యాయ సంఘం నేతలను ఉపాధ్యాయులను అసభ్య పదజాలంతో దూషించిన కడప జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఆర్ జె డి శామ్యూల్ ని పలు ఉపాధ్యాయ సంఘ నాయకులు వినతి పత్రం అందజేశారు. ప్రతి స్పందించిన ఆర్జెడి ఉపాధ్యాయుల గౌరవం తప్పనిసరిగా కాపాడతామని, తగిన న్యాయం చేస్తామని గురువులను గౌరవిస్తామని తెలియజేశారు. వినతి పత్రం అందజేసిన నాయకులు లెక్కల జమాల్ రెడ్డి ప్రగతిశీల ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎస్ రామాంజనేయులు ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు యపరాల వెంకట సుబ్బయ్య, మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్ టి యు. ఆర్ హరి కొండయ్య, బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాకార్యదర్శి బొల్లు మురళీకృష్ణ ప్రధానోపాధ్యాయులు మునయ్య స్కూల్ అసిస్టెంట్ రామచంద్ర, ఆవుల శ్రీనివాసులు, ఆలమూరు ప్రసాద్, సాగర్, బాలకృష్ణ, రాజగోపాల్ రెడ్డి ఉన్నారు.

వినాయకుడిని దర్శించుకున్న కడప ఎంపీ

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ఎన్జీవో కాలనీలో ఏర్పాటుచేసిన వినాయకుడిని కడప ఎంపీ అవినాష్ రెడ్డి, మాజీ ఉపముఖ్యమంత్రి అంజద్ భాష, వైఎస్ఆర్సిపి కడప జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి మే సురేష్ బాబులు దర్శించుకున్నారు.

..సంపూర్తిగా సాధించాలి

(మొదటి పేజీ తరువాయి) త్రాగునీటి నాణ్యతా పరీక్షలను నిర్వహించాలని క్షేత్ర స్థాయి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా.. అన్ని గ్రామపంచాయతీల్లో క్లోరినేషన్ సిస్టమ్ ను, ఎఫ్.టి.కె. పనితీరు, నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. తాగునీటి సరఫరా, డ్రైనేజీ సిస్టమ్ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని రకాల పి.డబ్ల్యు.ఎస్, ఎంపీడబ్ల్యూఎస్, డిపి స్కీములు, సీపీడబ్ల్యూఎస్ స్కీముల నిర్వహణను పటిష్టం చేయాలన్నారు. ప్రతి ఒక్క ఇంటికీ.. మంచినీటి కుళాయి కనెక్షన్ ఇవ్వాలన్నారు. తాగునీటి సరఫరా చేసే పైపులైన్లు పంపింగ్ నుండి ఇంటి కుళాయి వరకూ.. ఎక్కడ కూడా లీకేజీలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని సచివాలయాల పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టి సారించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో.. జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, సీపీవో వెంకట రావు, ఆర్డబ్ల్యుయస్ ఈఈ ఏడుకొండలు, ఈఈలు, డిఈలతో పాటు.. అన్ని మండలాల ఏఈఈ లు తదితరులు పాల్గొన్నారు.

వైవీయూలో బీకాం ఆనర్స్ నూతన కోర్సు ప్రారంభం

విశాలాంధ్ర-కడప వైవీయూ : కామర్స్ కోర్సు చదివిన వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని అయితే ప్రభావంతంగా కోర్సు పూర్తి చేయాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి ఉద్బోధించారు. యోగివేమన విశ్వవిద్యాలయంలో బీకాం ఆనర్స్ నూతన కోర్సు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె. కృష్ణారెడ్డి,కులసచివులు ఆచార్య ఎస్.రఘునాథ రెడ్డి తో కలసి లాంఛనంగా నూతన కోర్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వీసీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో డిగ్రీ కోర్సు ప్రారంభించడం ఇది మొదటిసారి అని విశ్వవిద్యాలయం విద్యార్థుల చదువుకు అన్ని విధాల అనువైనదని వైవీయూ అన్నారు. రాష్ట్రంలోనే మిగితా విశ్వవిద్యాల తో పోల్చుకుంటే యోగి వేమన యూనివర్సిటీలో ఉన్నటువంటి సదుపాయాలు మరెక్కడా లభించవన్నారు. ఇక్కడున్నటువంటి మానవ వనరులు, మౌలిక సదుపాయాలు విద్యార్థులకు సౌకర్యవంతంగా, ఆహ్లాదకరంగా చదువుకోవడానికి ఉపయోగపడతాయన్నారు. కులసచివులు ఆచార్య ఎస్.రఘునాథ రెడ్డి మాట్లాడుతూ బీకాం విద్యార్థులు యోగి వేమన అధ్యాపకులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నాణ్యమైన విద్యాబోధన అందిస్తారని తెలిపారు. అలానే మీకు చదువుల గురించి సందేహాలు వచ్చినప్పుడు సహాయ సహకారాలు అందిస్తారని , మార్గదర్శనం చేస్తారన్నారు. ఇక్కడి సదుపాయాలన్నిటినీ చక్కగా వినియోగించుకుని భవిష్యత్తులో స్థిరపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో డిగ్రీ కోర్సులో చేరి చాలా మంచి పని చేశారని , భవిష్యత్తును చక్కదిద్దుకోవడానికి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు తెలిపారు. కామర్స్ విభాగ డీన్ ఆచార్య వై.సుబ్బరాయుడు మాట్లాడుతూ బీకాం విద్యార్థులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని , మీరందరూ వైవీయూలో చేరి మంచి ప్లేస్ ను సెలెక్ట్ చేసుకున్నారన్నారు. విభాగ అధిపతి ఆచార్య విజయభారతి మాట్లాడుతూ యూనివర్సిటీలో కామర్స్ కోర్సును ప్రప్రథమంగా ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. సీట్లలో విద్యార్థులు చేరడం మరింత ఆనందాన్నిస్తోందన్నారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విభాగ సహాయ చర్యలు డాక్టర్ హరినాథ్ మాట్లాడుతూ నూతన విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

85 జీవోకు వ్యతిరేకంగా వైద్యులు సమ్మె

విశాలాంధ్ర - సుండుపల్లె : ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు,జీవో 85 కు వ్యతిరేకంగా ఆందోళనను వ్యక్తం చేస్తూ,మంగళవారం రాయవరం ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సమ్మె లో పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 85 ద్వారా పీజీ అవకాశాలు తగ్గించడం అన్యాయమని, ఇది ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సేవలను ప్రభావితం చేస్తుందని అన్నారు.

మడితాడులో పౌష్టిక ఆహార మాసోత్సవాలు

విశాలాంధ్ర-సుండుపల్లె : అంగన్వాడి కేంద్రంలో మం గళవారం పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా ఐసి డిఎస్ సిడిపిఓ సుగుణమ్మ, సూపర్వైజర్ వనజమ్మ పాల్గొన్నారు,సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భ వతులు బాలింతలకు తల్లి మూడవ నెల నుంచి బిడ్డ రెండు సంవత్సరాల వయసు వచ్చేవరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తీసుకోవాల్సిన ఆహారం తీసుకోవాలన్నారు.

వైవియు విద్యార్థులచే ఘనంగా గణేష్ నిమజ్జనం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటుచేసిన ఎకో ఫ్రెండ్లీ గణేషుడి విగ్రహాన్ని బ్యాండ్ మేళాల మధ్య ఘనంగా ఊరేగించారు. విద్యార్థినుల కర్ర సాము, విద్యార్థులతో రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాల మధ్య బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ కదం తొక్కారు. ముందుగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె. కృష్ణారెడ్డి,కులసచివులు ఆచార్య ఎస్.రఘునాథ రెడ్డి , విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది వినాయకుడికి పూజలందించి ఆశీర్వాదాలు పొందారు. వైవీయూ గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు వంశీ కృష్ణ, చంద్ర శేఖర్ , భరత్ కుమార్, పవన్ కళ్యాణ్, అబ్దుల్ రహీం, గౌతమ్, గోపి, రేవంత్, సాయి చరణ్ ప్రణయ్, రజిత, మనీషి, సృజన, దీపిక, దేవామ్సి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మ సాగర్ రిజర్వాయర్లలో 3%5, టియంసిలు

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం : మండల కేంద్రము పరిధిలోని బ్రహ్మ సాగర్ రిజర్వాయర్లు ప్రస్తుతం ఉన్న సాగర్ల నీరు 3%5, టీఎంసీ నీరు ఉండడంతో 2007 ప్రభుత్వం సాగర్ లో 13,5 టియంసిలతో శశి శ్యామలంగా పార్కు చల్లటి వాతావరణం లో యాత్రికులు అక్కడ అలసట తీసుకొని సాగర్ తిలకించే వారిని, 2014లో టిడిపి అధికారంలోకి రాగానే 7,6, టీఎంసీ లునీటీ నిలువ ఉంచారనిఎటువల్ల వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న బ్రహ్మ సాగర్ పార్క్ పై దృష్టి పెట్టకపోవడం అయితే సాగర్ 15,8,,టియంసిలు స్టోరేజ్ పెట్టారని గతంలో టిడిపి 2014 ఇరిగేషన్ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రాజెక్ట్ సందర్శించి బ్రహ్మ సాగర్ ప్రాజెక్టు పై హామీలు వర్షం కురిపించిన బ్రహ్మ సాగర్ కు అమలకు నోచుకోలేదు పార్కులు మోక్షం లేదు అయితే పార్క్ పైన ఎలాంటి దిష్టి పెట్టకపోవడం ప్రతినిత్యం బ్రహ్మం గారిని దర్శించుకున్న భక్తులు బ్రహ్మచారి తిలకించెందుకు ఇక్కడికి పట్టించుకుండే నాయకులే లేకపోవడం రెండు ప్రభుత్వం ఈ పార్క్ దిష్టి పెట్టకపోవడం ఇప్పటికైనా ఈ ప్రభుత్వం పూర్వం వైవానిగా బ్రహ్మ సాగర్ కు తేవాలని ప్రజలు యాత్రికులు కోరుతున్నారు అయితే ప్రస్తుతం బ్రహ్మంగారిమఠం తెలుగు గంగ రిజర్వాయర్ కు కృష్ణ జిల్లాలను గత వారం నుండి 15 00, క్యూసెక్కుల నీరు చేరుతున్నాయని ప్రస్తుతం థర్మల్ ప్రాజెక్టుకు 40 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు ఎడమ కాలువకు 100 క్యూసెక్కుల నీటిని ప్రజా ప్రతినిధులు దృష్టికి రైతులు తీసుకెళ్లివిడుదల చేశారు అయితే ఈనెల 17వ తేదీన బ్రహ్మ సాగర్ కుడికాలు కూడా రైతులు నీరు విడుదల చేయాలని శాసనసభ్యులు బద్వేల్ మైదుకూరు దృష్టికి తీసుకెళ్లగా కలెక్టర్ అనుమతితో విడుదల చేస్తారని ఈ విడుదలకు రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి గానీ జిల్లా ఇన్చార్జి మంత్రి కానీ హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని! అయితే ఇప్పటికైనా బ్రహ్మ సాగర్ పార్కుల్ పట్ల దృష్టి పెట్టి గెస్ట్ హౌస్ వద్ద ఉన్న పార్కు ఎంట్రన్స్ లో ఉన్న పార్కులకు ప్రభుత్వం దిష్టిపెట్టాలని మోక్షం కల్పించాలని, బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ పైరోడ్డు గతంలో శాంక్షన్ అయినా పనుల్లో ప్రారంభోత్సవానికి నేర్చుకోకపోవడం పలువురు ప్రజలు యాత్రికులు కోరుతున్నారు.

అలరించిన ఉట్టి కొట్టు వేడుక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక కడప రోడ్డులోని సాయినగర్-2 ప్రాంతంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమం నేడు ఘనంగా నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది. 5రోజుల పాటు భక్తుల చేత విశేష పూజలందుకున్న గణనాధుడు బుధవారం గ్రామోత్సవం ద్వారా కాలనీ వీధుల్లో ప్రజలకు దర్శనం ఇవ్వనున్నారు. నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం నిర్వహించిన ఉట్టికొట్టు వేడుక అలరించింది. ఉట్టిని కొట్టేందుకు చిన్నారులు, యువతీ, యువకులు, మహిళలు ఉత్సాహం చూపారు. అంతకుముందు చిన్న పిల్లలకు గేమ్స్ నిర్వహించగా సాయంత్రం ప్రఖ్యాత మధుర గాయకుడు సంగీతం మాస్టర్ ఎస్పి ప్రతాప్చే ఆధ్యాత్మిక సంగీత విభావరి అలాగే వైజెకె ఈవెంట్స్ ఆధ్వర్యంలో బృందావనం భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ఉత్సవ కమిటీ శ్రమిస్తోంది.

టెన్త్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహూకరణ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మార్చి 2024 లో జరిగిన పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విశ్వభారతి స్కూల్ విద్యార్థులకు డైరెక్టర్ రామచంద్రయ్య , కరెస్పాండెంట్ రఘునాధారాజులు నగదు బహుమతిని ప్రధానం చేశారు. 580 మార్కులు సాధించి మండల, స్కూల్ ప్రథమ స్థానం సాధించిన చైతన్య కు 16116 రూపాయలు, మాథెమాటిక్స్ సబ్జెక్టులో 100కి 100 సాదించిన చైతన్య, సంధ్య, సఫియా, ముఫ్లిహ,నితీష, శ్రీలక్ష్మి లకు ఒక్కొక్కరికి 6000 రూపాయలతో పాటుగా జ్ఞాపికను , అలాగే 99 మార్కులు సాదించిన కీర్తన్ కుమార్ రాజు, అశోక్, హేమ, అక్షయ లకు ప్రోత్సాహకంగా 1000 రూపాయల నగదుతో పాటు జ్ఞాపిక ను మాథ్స్ ఉపాధ్యాయుడు గంగాధర్ రాజు అందచేశారు. సోషల్ సబ్జెక్ట్ లో 99 సాదించిన నితీషాకు 2116 , 98 మార్కులు సాదించిన బ్రహ్మయ్య , అశోక్ లకు ఒక్కొక్కరికి 1116 రూపాయలు సోషల్ ఉపాధ్యాయుడు నాగ చంద్రాయుడు అందచేశారు. అనంతరం డైరెక్టర్ రామచంద్రయ్య , కరెస్పాండెంట్ రఘునాధారాజులు మాట్లాడుతూ కష్ట పడి చదివితే మంచి ఫలితాలు సాదించగలమని నిరూపించిన విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరెన్నో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, స్కూల్‌కు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ రవీంద్ర,ఉపాధ్యాయులు చంద్రాయుడు, దర్బార్, ప్రతాప్, స్వామికొండ, రవికుమార్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రహ్మ సాగర్ వద్ద పటిష్ట బందోబస్తు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల కేంద్రము పరిధిలో ఉన్న బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసిన మండల స్థాయి అధికారులు బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ వద్ద విఘ్నేశ్వరుని నిమగ్నానికి గ్రామాల నుండి భారీగా తరలివస్తున్న విగ్రహాలకు నిమజ్జానికి వస్తున్న విద్యను భక్తుల కోసం ప్రత్యేకంగా బ్రహ్మంగారిమఠం మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి బ్రహ్మంగారిమఠం ఎస్సై చంద్రశేఖర్ తో కలిసి ఏర్పాట్లను చేశారు ప్రత్యేకంగా విద్యుత్ దీపాలు కరెంటు కోతతో ప్రజలు ఇబ్బంది పడకుండా సాగర వద్ద ప్రత్యేకంగా జనరేటర్ ఈతగాలను ఏర్పాటు చేసి మద్యం సేవించిన వారికి అనుమతి లేకుండా చిన్న పిల్లలను సాగర్ వద్దకు అనుమతి లేకుండానూ ప్రత్యేకంగా చూపించండి చూపించారు హెల్త్ సిబ్బందితో ప్రత్యేకంగా అక్కడ మెడికల్ క్యాంపును ఏర్పాట్లు వైద్యాధికారులు నిర్మించారు ట్రాఫిక్ సమస్య లేకుండా ఎస్సై చంద్రశేఖర్ ప్రత్యేక దృష్టి పెట్టారు.

12 13 తేదీలలో మండల స్థాయి

క్రీడ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : ఈ నెలలో 12,13 వ తేదీలలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓలు చక్రే నాయక్, వెంకటసుబ్బయ్యలు తెలిపారు.లక్కిరెడ్డిపల్లె జడ్పీ బాలుర పాఠశాలలో ఈ నెల 12,13 వ తేదీలలో మండల స్థాయి క్రీడ పోటీలు ఎంపిక జరుగుతుందన్నారు.అండర్-14,అండర్-17 బాలుర, బాలికల విభాగంలో కబడ్డీ,కోకో,వాలీబాల్,షటిల్, బ్యాట్మెంటన్,యోగ,చెస్, అథెలిటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు.ఈ మండల స్థాయి క్రీడా పోటీలలో అన్ని పాఠశాల నుంచి బాల, బాలికలు పాల్గొనాలని వారు తెలిపారు.

వినాయక లడ్డూను దక్కించుకున్న లక్ష్మీ నర్సారెడ్డి

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు మండల కేంద్రమైన అట్లూరు గ్రామపంచాయతీ ఆకుతోటపల్లి గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా సోమవారం నిర్వహించిన లడ్డు వేలం పాటలో అదే గ్రామానికి చెందిన బోవిళ్ళ. లక్ష్మీ నర్సారెడ్డి ఒక లక్ష20వేల రూపాయలతో వినాయకుని లడ్డునుదక్కించుకున్నట్లు గ్రామస్తులు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. అయితే వినాయక స్వామి మండపం ఎదుట నుంచి వారి కుటుంబం వరకు బ్యాండ్ మేళ తాలాలతో వాయించుకుంటూ వారి ఇంటి వద్దకు చేర్పించినట్లు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో బోవిల్ల.నరసింహారెడ్డి, నర్సారెడ్డి, పెంచల్ రెడ్డి, అమెరికా ఆడిటర్ బోవిల్ల లక్షారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీవో 115రద్దు చేయాలని ఏఎన్ఎం ల ఆందోళన

విశాలాంధ్ర -మదనపల్లె : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకు వచ్చిన జీవో నెంబర్115ను రద్దు చేయాలని కోరుతూ మంగళ వారం మదనపల్లె జిల్లా ఆసుపత్రి వద్ద ఏఎన్ఎంలు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2013 నుంచి కాంటాక్ట్ బేసిక్ పైన అప్పటి ప్రభుత్వం తమను విధుల్లోకి తీసుకుందన్నారు. అయితే ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా తమను పెర్మనెంట్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ జీతంతో కొనసాగుతున్న తమను మోసం చేస్తూ ప్రస్తుత ప్రభుత్వం మూడు రోజుల క్రితం జీవో నెంబర్ 115 తీసుకువచ్చి కొత్తగా ఏఎన్ఎంలను ఉద్యోగాల్లోకి తీసుకొని వారికి 18 నెలలు శిక్షణ ఇచ్చి తమ పోస్టుల్లో వారినే భర్తీ చేసి తమకు తీరని అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వం తీరు మార్చుకొని వెంటనే జీవో నెంబర్115 ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. చివరి చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉదృతం చేసి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

మిట్స్‌లో పరిశోధన అవార్డుల కార్యక్రమం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో పరిశోధన అవార్డు ల కార్యక్రమాన్ని నిర్వహించారు. కలశాలలోని అధ్యాపకులు, విద్యార్థులు పరి శోధన లలో రాణిస్తున్నారని, ప్రతిభ కనపరిచిన వారికి నగదు బహుమ తులు అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ప్రపంచ స్థాయిలో ప్రఖ్యాతి పొందిన వెబ్ ఆఫ్ సైన్స్, స్కోపస్, ఎస్.సి.ఐ, ఐఈఈఈ మొదలైన వాటిలో అధ్యాపకులు, విద్యార్థులు పరిశోధన పత్రాలను ప్రచురించడం జరిగిందని, విద్యా ర్థులను, అధ్యాపకులను మరింత ప్రోత్సాహం కొరకై ప్రతి సంవ త్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 9 లక్షల 60 వేలు రూపాయలను ప్రోత్సాహకాలుగా తమ కళాశాల లోని అధ్యాపకులు మరియు విద్యార్థులకు అందజేసినట్లు ఆయన అన్నారు. ఈ ప్రోత్సాహకాలు అందించిన కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి కి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల కు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్ కృతతలు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ అడ్వైసర్ డాక్టర్ కృష్ణ రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, అడ్వైసర్ డాక్టర్. తులసీరామ్ నాయుడు, అసోసియేట్ డీన్ డాక్టర్. శివయ్య తదితరులు పాల్గొన్నారు.

వినాయకుని పూజలో డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : మండలంలోని దప్పేపల్లి గ్రామం, గొల్లపల్లి,వీరారెడ్డి గారి పల్లిలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం నిమజ్జన కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకుడు మంత్రి సోదరుడు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సంధర్భంగా లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజక వర్గ ప్రజలందరు సుఖ,సంతోషాలతో ఉండాలని ఆయన ప్రార్థించారన్నారు. మండలంలోని సమస్యలపై ఆయన ఆరా తీశారు. ఇప్పటికే మండలంలో పలు గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు మంజూరు చేఖీని,త్వరలోనే పనులు ప్రారంభం చేస్తాం అని అన్నారు.ఈ ఐదు సంవత్సరాలలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి చొరవతో గ్రామాలలో మౌలిక సదుపాయాలు,త్రాగునీటి సమస్యల పరిష్కారం చేయటమే వారి మొదటి ప్రాధన్యత అన్నారు.ఈ కార్యక్రమంలో టీడిపి యువ నాయకుడు యనమల మదనమోహన్,టిడిపి నాయకులు ఉమా మహేశ్వర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పెద్ద రెడ్డయ్య, ఓబులేష్ యాదవ్, చిన్న ఓబులేసు,పెద్ద ఓబులేసు పాల్గొన్నారు.

పీలేరు పంచాయతీ పై దృష్టి సారించని ఇంచార్జి ఈఓ..!

నాలుగు నెలలుగా కార్మికులకు అందని జీతాలు

ఈఓ పై ఉపసర్పంచ్ ఆరోపణలు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మేజర్ పంచాయతీపై దృష్టి ఏ మాత్రం సారించడం లేదని, శానిటేషన్, పంచాయతీ సమస్యలు,నాలుగు నెలలుగా స్విపర్లు కు జీతాలు ఇంత వరకు అందలేదని పీలేరు పంచాయతీ ఇంచార్జి ఈఓ గురు మోహన్ పై ఉపసర్పంచ్ జినత్ షఫీ ఆరోపణలు చేశారు.పీలేరులో కృష్ణ నగర్లో చిన్నారిపై జరిగిన కుక్కల దాడిపై కూడ ఈఓ పట్టించుకోవడం లేదని తెలిపారు. తాము పీలేరులో సర్పంచ్ గా ఇంచార్జ్ తీసుకొని 9 నెలలో తిరుపతి నుంచి కుక్కలను పట్టేవారిని పిలిపించి సొంతనిధులతో ఖర్చు చేసి పట్టించాము అని పేర్కొన్నారు. పీలేరు పంచాయతీకి డిపాటేషన్తో కలికిరి నుంచి పీలేరుకు ఇంచార్జి ఈఓగా వేసినారని,ఈయన మునుపటి వారితో మమేకమ్మియి ప్రతి కార్యక్రమనికి మమ్మలిని ఆటంకపరిచి మమ్మల్నిని అభాసుపాలు చేయాలని చూశారన్నారు.ఈయన పీలేరు పంచాయతీలో కక్షపూరితంగా వ్యహరిస్తున్నారని తెలిపారు.ఇచ్చుట నిధులు ఉన్నా కూడా స్వీపర్స్కు కష్టపడి చెత్తాచెదారం ఎత్తి పీలేరులో శుభ్రంగా ఉంచే వాళ్లకు పేదవారికి నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నరని తెలిపారు..తమకు ఆగష్టు మాసం 28 వరకు చెక్ పవర్ ఉన్నా కూడా ఈయనకు కూడా చెక్ పవర్ ఉన్నా కూడా స్వీపర్సు కు, ఆర్వో ప్లాంట్, డ్రైవర్స్ కు జీతాలు ఇవ్వలేదని పేర్కొన్నారు.ఈయన వచ్చినప్పటి నుంచి పేదలు నివసించే చోట ఫాగింగ్ కానీ పిచికారి కానీ వినాయక మండపాల దగ్గర శుభ్రత చేయకుండా ప్రతిదానికి వాయిదా వేస్తూ పీలేరు పట్టణ ప్రజలకు మభ్యపెడుతున్నాడని ఆరోపించారు.మేము సెక్రటరీ వచ్చిన తర్వాత ఒక నెల జీతం మాత్రం ఇవ్వవలసి ఉన్నది. ఆయన వచ్చినప్పటి నుంచి ఇప్పటికి నాలుగు నెలలుగా పంచాయతీ సిబ్బంది మొత్తానికి జీతాలు ఇవ్వలేదని తెలిపారు. తాము దాదాపు 3 లక్షలకు పైగా డీజిల్ పెట్రోల్ వినియోగిస్తు, సిబ్బందికి పెట్రోల్ ఇస్తూ వచ్చామని తెలిపారు.తమ పరిధిలో ఎనిమిది ట్రాక్టర్లు ఒక ఆటో ఒక ఎలక్ట్రిషన్ ఆటో మరియు ఒక మినీ ట్రాక్టర్ ఇందులో ఒక ట్రాక్టర్ లీజుకు తీసుకొని

పీలేరులో 50వేల జనాభా ఉన్న కారణంగా మేము ఎన్ని సౌకర్యాలను కల్పించినామన్నారు. ఇందులో శానిటరీ, సెక్రటరీలు గాని కల్పించుకోకుండా లేనిపోనివి సృష్టించి జీనత్ షఫీకి చెక్ పవర్ తీసేసినారని అన్నారు.ప్రస్తుతం జనరల్ ఫండ్స్ 79 లక్షలు 15 ఫైనాన్స్ దాదాపు రూ.45 లక్షలున్నాయన్నారు. పీలేరు ప్రజలు జీనత్ షఫీ కి 20వ వార్డులో 1301ఓట్ల మెజారిటీతో ఎన్నుకొన్నారని ఈ సందర్బంగా గుర్తు చేశారు.

ఆరోపణలు చేయడం తగదు వాస్తవాలు తెలుసుకోవాలి : ఈవో గురు మోహన్

ఉప సర్పంచ్ జినత్ షఫీ ఆరోపణలు చేయడం తగదని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని పీలేరు పంచాయతి ఇన్చార్జి ఈవో గురు మోహన్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా మాట్లాడుతూ తను పీలేరు పంచాయతీ ఈవోగా బాధ్యతలు చేపట్టినప్పుడు కేవలం ఆరు లక్షల రూపాయలు మాత్రమే ఉన్నాయని దీంతో రావాల్సిన పన్నుల రూపంలో వసూలు చేశామని తెలిపారు.ప్రస్తుతం విజయవాడలో వరదల పరిస్థితి ప్రభావం వల్ల పీలేరులో పారిశుధ్య కార్మికులకు తరలించడం జరిగిందని అన్నారు. చెక్ పవర్ పోయిన తర్వాత స్థానిక ఎంపీడీవో పంచాయతీ ఈఓ కలసి స్విపర్లు కు కార్మికులకు ఇవ్వాల్సిన జీతాలు ప్రభుత్వం నిబంధనల ప్రకారం సి ఎఫ్ ఎం ఎస్ లో అనుమతి వచ్చిందని వెంటనే స్వీపర్ల కూడా జీతాలు చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే కృష్ణానగర్లో చిన్నారికి పెంపుడు కుక్కే కరిసిందని ఈ విషయాన్ని తెలుసుకోవాలని అన్నారు. తాము ప్రభుత్వ ఉద్యోగులమని ఏ రాజకీయ పార్టీకి చెందిన వారం కాదని ప్రభుత్వం విధించే నియమ నిమ నియమాలను బట్టి ప్రభుత్వ నియమాలను బట్టి తాము నడుచుకుంటామని ఈ సందర్భంగా గురు మోహన్ తెలిపారు.

కలికిరి వ్యవసాయం మార్కెట్ యార్డ్‌లో అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి :సీపీఐ

విశాలాంధ్ర- పీలేరు :కలికిరి మార్కెట్ యార్డులో జరుగుతున్న అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయంలో ఏవో గారికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు నుంచి ఒకే అధికారి స్థాన చలనం లేకుండా ఒకే చోట పనిచేస్తూ మార్కెట్ యార్డ్ నిధులు దుర్వినియోగం చేస్తూ అవినీతికి పాల్పడుతున్న సంఘటనలు జరుగుతున్నాయన్నారు మార్కెట్ యార్డ్ సంబంధించిన అద్దె భవనములు రెన్యూవల్ చేసుకున్నప్పుడు షాపు యజమానుల దగ్గర అక్రమంగా వసూలు చేయడం, మార్కెట్ యార్డ్ లో రైతులు దగ్గర నుంచి కేవలం రెండు శాతం కమిషన్ వసూలు చేయాలని నిబంధనలు ఉన్నా వాటిని అతిక్రమించి ఇష్టానుసారంగా 15 నుంచి 20% వసూలు చేస్తున్న పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు అదే విధంగా కలకడలో మార్కెట్లో రైతుల దగ్గర ఎక్కువ కమిషన్ వసూలు చేస్తున్నారని రైతులు ఆందోళన చేసిన సూపర్వైజర్ పట్టించుకున్న పాపం పోలేదన్నారు కలికిరి మార్కెట్ యార్డు లో కనీస మౌలిక వసతులు లేక రైతు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి అక్కడ ఉందన్నారు వీటన్నిటిపై రైతులు ఎవరైనా ప్రశ్నిస్తే మీకు దిక్కున చోట చెప్పుకోండి అని బెదిరిస్తున్న పరిస్థితి అక్కడ ఉందన్నారు కలకడ చెక్ పోస్ట్ నుంచి రోజు ఆఫీస్ అవసరాల కోసం మామూలు కూడా వసూలు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు వీటన్నిటిపై సమగ్ర విచారణ జరిపించి అవినీతి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

నిమజ్జనం కోసం ఘోరంగా కొట్టుకున్న యువకులు

విశాలాంధ్ర-మదనపల్లె:వినాయకుని నిమజ్జనం విషయమై యువకులు బహిరంగ ఘర్షణకు దిగిన ఘటన మదనపల్లెలో జరిగింది. స్థానిక సొసైటీ కాలనీలోని భాస్కర్ పాల డిపో సమీపంలో వినాయకుడి మండపం ఏర్పాటు చేశారు. ఈక్రమంలో సోమవారం పూజలు ముగించారు. సాయంత్రం నిమజ్జనం చేయాలని ఓ వర్గం.. మంగళవారం చేద్దామని మరో వర్గం వాగ్వాదానికి దిగారు. మాటామాటా పెరిగి పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

ఆప్కాస్ సిబ్బందికి పెండింగ్ వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి ప్రభుత్వ సర్వజన భోదన ఆసుపత్రిలో పని చేస్తున్న ఆప్కాస్ సిబ్బంది 26 మందికి పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని పట్టణ కార్యదర్శి తిరుమల తెలిపారు. ఈ మేరకు మంగళవారం కూడా నిరసన కార్యక్రమం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి ప్రభుత్వ సర్వజన భోదన ఆసుపత్రిలో లో దాదాపు 26 మంది అవుట్ సోర్సింగ్ (ఆప్కాస్) సిబ్బంది పనిచేస్తున్నారని వీరిలో నలుగురుకి 13 నెలలుగా,మరో 22 మందికి ఏడు నెలలుగా వేతనాలు రాలేదని, జీతాలు లేని కారణంగా ఆప్కాస్ సిబ్బంది కుటుంబ సభ్యుల పోషణ, పిల్లలు చదువులు, ఇంటి అద్దెలు చెల్లించలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఆప్కాస్ సిబ్బంది ఒకవైపు డ్యూటీలు చేసుకుంటూ మరో జీతాలు కోసం వారం రోజులుగా ఆసుపత్రి ముందు నిరసనలు తెలియజేస్తున్నా స్థానిక ఆసుపత్రి సూపరింటెండెంట్ ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆప్కాస్ సిబ్బంది పట్ల సూపరింటెండెంట్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయ కులు కృష్ణప్ప, ముబారక్, చంద్ర, సుబ్రమణ్యం, మాధవి, రేవతి, తులసి, ప్రభావతి, అమరావతి, అమ్మ, ఉష, చంద్రిక, గంగాదేవి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పీలేరులో శుభ్రతను పాటించాలి - సర్పంచ్ హబీబ్

విశాలాంధ్ర- పీలేరు : పీలేరులో శుభ్రతను పాటించాలని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా తెలి పారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ హబీబ్ బాషా కార్మికులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అలాగే ప్రజలకు తాగునీరు, పారిశుధ్య సౌకర్యాలను నిర్ధారించాలని వారికి ఆదేశిం చామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ స్టాంప్ నరసింహ రెడ్డి, వార్డుమెంబెర్స్ విక్టరీ వెంకటరమణ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి సాంబ శివ రెడ్డి,కాలేషా లు పాల్గొన్నారు.

వినాయకుని సందర్శించిన తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మండలం, తాళ్లపాక నందు పర్యటిస్తూ తాళ్లపాక గేటు అన్నమయ్య నగర్ యూత్ ఆహ్వానం మేరకు హాజరై ముందుగా గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు ఆయన స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగం సంజీవ్,బిజెపి పార్లమెంట్ యువ నాయకులు చమర్తి మహేష్ రాజు,టిడిపి పార్లమెంట్ కార్యనిర్వక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, అన్నమయ్య నగర్ యూత్ పందికాల జయరాం,గానికి పెంట హరి,సాయి,నరసింహులు, భాను ప్రకాష్,గాలి శెట్టి మల్లి,జయచంద్ర,రాజేష్, ఎర్రతోటి శివ తదితరులు పాల్గొన్నారు.

మైలవరం నుంచి పెన్నానదికి నీరు విడుదల

పరివాహ ప్రాంతాలవారు అప్రమత్తంగా ఉండాలి- మైలవరం జలాశయం ఏఇఇ వై.గౌతమ్ రెడ్డి

విశాలాంధ్ర – జమ్మలమడుగు : శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి వరద నీటిని మళ్లించడం వల్ల గండికోట రిజర్వాయర్ 25 టీఎంసీలు, మైలవరం రిజర్వాయర్ 5.5 టీఎంసీలకు చేరుకోనుందని మైలవరం జలాశయం ఏ.ఇ.ఇ వై.గౌతమ్ రెడ్డి తెలిపారు. మైలవరం రిజర్వాయర్ నుండి పెన్నా నదిలోకి నీటి విడుదలలో క్రమంగా పెంచుకుంటూ పోతామన్నారు. పెన్నా నదికి ఔట్ ఫ్లోను 500 క్యూసెక్కుల నుండి 1000 క్యూసెక్కులకు, మంగళవారం సాయంత్రం 4 కి పెన్నా నదికి ఔట్ ఫ్లో 1000 క్యూసెక్కుల నుండి 3000 క్యూసెక్కులకు, 11న బుధవారం సాయంత్రం 4కి పెన్నా నదికి ఔట్ ఫ్లో 3000 క్యూసెక్కుల నుండి 5000 క్యూసెక్కులకు, 12 న గురువారం సాయంత్రం నాలుగు కు పెన్నా నదికి ఔట్ ఫ్లో 5000 క్యూసెక్కుల నుండి 8500 క్యూసెక్కులకు పెంచు కుంటూ పోతామన్నారు. జమ్మల మడుగు ఆర్డీఓ మరియు డిఎస్పీ లతో పాటు ఎమ్మార్వో, ఎంపిడిఓ లు ఆదినిమ్మాయి పల్లి ఆనకట్ట వరకు పెన్నా నది వెంబడి నివసించే ప్రజలను దండోరా లేదా ఏదైనా కమ్యూనికేషన్ ద్వారా అప్రమత్తం చేయవలసిందిగా కోరుతు న్నామన్నారు. పెన్నా నది క్రాసింగ్ వద్ద గట్టి నిఘాను ఉంచాలని మరియు ప్రజలను పెన్నా నదిలోకి అనుమతించ వద్దని అభ్యర్థిస్తున్నామన్నారు. పెన్నాకు నీరు విడుదల చేస్తున్నామని పాఠశాల విద్యార్థులను పెన్నా నదిలోకి ప్రవేశించకుండా పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలకు సరైన అవగాహన కల్పించాలన్నారు. బట్టలు ఉతకడానికి పెన్నా నదిలోకి ధోబీ వ్యక్తులను అనుమతించ వద్దన్నారు. పెన్నా నది నుండి మోటార్లు, పైపులు మరియు స్టార్టర్లను తొలగించడానికి రైతులను అప్రమత్తం చేయాలని కోరారు. జమ్మలమడుగు, ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని పెన్నా నది వెంబడి ఉన్న ప్రజలను అప్రమత్తం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా ఔట్‌ఫ్లోలు కూడా 8500 క్యూసెక్కుల కంటే ఎక్కువగా ఉంటాయి మరియు మైలవరం రిజర్వాయర్ క్యాచ్మెంట్ ఏరియాలో వర్షపాతం మీద ఆధారపడి ఉంటుందని తెలిపారు.

హెచ్ఐవిపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర–రాయచోటి : ఎయిడ్స్ వ్యాధి ప్రాణాంతకమైనదని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ మహమ్మద్ కోరారు. రాయచోటి పట్టణం వాల్మీకి బజారులోని యూపిహెచ్‌సి ఆవరణంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ పిసి ఎస్ ఎస్ – టిఐ ఎన్జీవో ఆధ్వర్యంలో మీకు తెలుసా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహమ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచాన్నే గడగడలాడిస్తున్న ఎయిడ్స్ వ్యాధి రోజురోజుకు పెరుగుతుంది. ఈ మధ్య కాలంలో ఈ వ్యాధి ప్రభావం తగ్గినట్టు కనిపించిన కొన్ని ప్రాంతాల్లో ఈ వ్యాధి బారిన ఎక్కువ మంది పడుతున్నట్లు తెలిసిందన్నారు. అసలు ఈ వ్యాధి ఎందుకు వస్తుంది రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో పిసిఎస్ఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ టీ.స్వాతి, పిసి ఎస్ఎస్ ఉద్యోగులు టి.శ్రీనాథ్, పద్మావతి, నందకుమార్, ప్రభావతి, స్టాఫ్ నర్స్ సావిత్రి, ఏఎన్ఎం రోజా, ఆశా వర్కర్లు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్విజ్ పోటీల్లో విద్యార్థులు విజేతలు

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచారని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎం. వివేకానంద రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు వారి అధ్వర్యంలో నెల్లూరులో నిర్వహించిన జాతియ స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారని తెలిపారు. ఈ పోటీలకు 976 మంది విద్యార్థులు వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారని తెలిపారు. ఎంతో ఉత్కంఠంగా 8 రౌండ్‌లలో జరిగిన ఈ పోటీలల్లో మా కడప డిల్లిపబ్లిక్ స్కూలు విద్యార్థులు ఎం. భాను తేజేశ్వర్ రెడ్డి, భరత్ కుమార్ రాజు, జాతీయ స్థాయి లో రనర్స్ ట్రోఫీ ని కైవసం చేసు కున్నారని తెలిపారు. మా విద్యా సంస్థలలో విద్యతో పాటు అన్ని రంగాలలో రాణిం చేందుకు ఒత్తిడి లేని విద్యతో పాటు గేమ్స్‌లో విజేతలుగా నిలిచేందుకు అన్ని విధాల శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపా రు. గెలుపొందిన విజేతలకు సంస్థ డైరెక్టరు యం. వివేకా నంద రెడ్డి ఘనంగా సన్మానించారు. నగదు బహుమతి అం ద చేసారు. పుర ప్రముఖులు విద్యార్థులకు ఆశీకందించారు.

ఝరికోనకు మోక్షం కలిగేనా?

విశాలాంధ్ర – సుండుపల్లె : రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు ఉన్న రాయలసీమ ప్రాంతాలలో అనుకున్నంత వర్షాలు కురవక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కరువు ప్రాంతమైన సుండుపల్లె రైతుల ప్రయోజనం కోసం ఝరికోన నిండుకుండలా దర్శనమిస్తున్న దిగువ ప్రాంతానికి సాగు,తాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఝరికోన ప్రాజెక్ట్ 0.75 ఎంసీల నీటి సామర్థ్యంతో 2006 వ సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించి 2010లో పూర్తి చేశారు,గత 14 సంవత్సరాల నుండి,ప్రభుత్వాలు,పాలకులు మారుతున్న ఝరికోన ప్రాజెక్ట్ సాగు,త్రాగునీటి కాలువలు పురోగతి చెందలేక పోవడం ప్రజల దౌర్భాగ్యమని 2024-25 సంవత్సరంలో నైనా కూటమి ప్రభుత్వం కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి మండల రైతాంగాన్ని ఆదుకోవాలని తద్వారా ఆయకట్టు రైతులకు 15 వేల ఎకరాలకు ఉపయోగకరంగా ఉంటుంది అదేవిధంగా ఝరికోన ప్రాజెక్ట్ మొరవ మరమ్మతులు చేసి తాత్కాలికంగా రైతులను ఆదుకోవాలని బహుదా నదీపరివాహక ప్రాంత రైతులు, ప్రజలు కోరుతున్నారు.

మాదక ద్రవ్యాలు వినియోగం మానండి: ఎంపీ అవినాష్

విశాలాంధ్ర–పులివెందుల: యువత సరదా కోసం మత్తు పదార్థాలు, పానీయాలు అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని భవిష్యత్ తరాలు అంధకారం అయి పోతున్నాయని ఇప్పటికైనా యువత మారాలని, మాదక ద్రవ్యాలు మానాలని కడప ఎం.పి వై. ఎస్. అవినాష్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన తన నివాసం నందు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో సేవాసమితి అధ్యక్షులు రాజు ఏర్పాటు చేసిన మాదక ద్రవ్య నిర్మూలన కోసం చేపడుతున్న అవగాహనా కార్యక్రమాలను మత్తు నివారణ చర్యల పోస్టర్ లను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ యువత దేశాభివృద్ధి కి వెన్నెముక లాంటి వారు అని అలాంటి భవిష్యత్ గల యువతే సరదాల కోసం గంజాయి లాంటి మత్తు పదార్థాలు అలవాటు చేసుకోవడం బాధాకరమన్నారు. కుటుంబ సభ్యు లు మానసికంగాను, ఆర్థికం గాను కోలుకోలేక అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్న సంఘట నలు ఎన్నో చూస్తున్నామన్నా రు. తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని ఆయన యువ త కు సూచించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్వోత్తం రెడ్డి, వేముల జడ్పీటీసీ బయపు రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, సభ్యులు ఉదయ్ కిరణ్, నారాయణ స్వామి పాల్గొన్నారు.

ఆత్మహత్యల రహిత సమాజం కోసం కృషి: డీఎస్పీ

విశాలాంధ్ర–పులివెందుల: ప్రతి ఒక్కరూ ఆత్మహత్య ల రహిత సమాజం కోసం కృషి చేయా లని డీఎస్పీ మురళీ నాయక్ పేర్కొన్నా రు. ప్రభుత్వ మహి ళ డిగ్రీ కళాశాలలోని ఎన్.ఎస్.ఎస్ యూనిట్ వన్ అండ్ టు అలాగే జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మహత్యల నివారణ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడు తూ మహభారతం, రామాయణం, ఇతిహాసాలలోని ఉదాహర ణలను తీసుకొని ఆత్మహత్యలను ఎలా అధిగమించాలో వివరించారు. అత్యవ సర పరిస్థితు లలో సహాయం కొరకు పోలీసు లు, స్నేహితులు,కుటుంబ సభ్యులను సంప్ర దించే ఫోన్ నంబర్లను కలిగి ఉండాలని తెలి పారు. ఆత్మహత్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యార్థులతో 'ప్రతిజ్ఞ' చేయించారు. కార్యక్రమంలో సిఐ రమణ , జన విజ్ఞాన వేదిక జాతీయ సమా చార కార్యదర్శి పి. సనావుల్లా ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్. యు. శ్రీనిత, వైస్ ప్రిన్సిపల్ ఎల్ .సుధీర, డాక్టర్. సి.బాల నారాయణ, ఎన్. ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, డా.కె. విజయలక్ష్మి ,ఆయుష్ డాక్టర్. రాధిక ,ఓబులపతి, వాణి, రెడ్డమ్మ ,లిఖిత , యస్. యూనస్ ఇతర అధ్యాపక ,అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

ఎంఎస్సీ ప్రవేశానికి దరఖాస్తులు

విశాలాంధ్ర–కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాలలో ఎమ్మెస్సీ ఎర్త్ సైన్స్ విభాగంలో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ అప్లైడ్ జియాలజీ కోర్సు లో ప్రవేశాలకు ఈనెల 11 12 తేదీలలో రిజిస్ట్రేషన్ చేసుకో వచ్చని వై వి యు డైరెక్టరేట్ ఆఫ్ డా. లక్ష్మీ ప్రసాద్ తెలిపా రు. ఈ కోర్సుల్లో పట్టభద్రులైన వారికి మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కోర్సులో ప్రవేశానికి ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపిసిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల 11,12వ తేదీ లోపు ఓఎండీసీ వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసు కోవాలని తెలిపారు. 11నుంచి 14వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చన్నారు. రిజిస్ట్రేషన్, ఇతర సందేహాల కు 8985597928 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



విశాలాంధ్ర – సుండుపల్లె : జిల్లా పరిషత్ ఉన్నత పఠశా ల ప్రధానోపాధ్యాయు లు వి జయన్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు గ్రహీతలు తెలుగు ఉపాధ్యాయు లు నాగరాజు నాయక్,ఆంగ్ల ఉపాధ్యాయులు నాగేంద్ర బాబులకు ఘనంగా సన్మానం చేశారు,జయన్న మాట్లాడు తూ వృత్తినే దైవంగా భావిస్తూ విద్యార్థుల శ్రేయస్సు కోసము కష్టపడి పనిచేసే ఉపాధ్యాయులకు అవార్డు రావడం హర్షనీయమన్నారు,

ఫీల్డు అసిస్టెంట్ సస్పెండ్

పూర్తిస్థాయి విచారణకు ఏపీడీ ఆదేశం

విశాలాంధ్ర–యర్రగుంట్ల : మండలంలోని పెద్దనపాడు గ్రామ పంచాయతీకి సంబంధించి ఉపాధి హామీ పథకం ఫీల్డు అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.వివేకానందరెడ్డిని సస్పెండ్ చేస్తూ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ (ఏపీడీ) నాగరత్నమ్మ ఆదేశాలు జారీ చేశారు. వివేకానందరెడ్డి విధి నిర్వహణలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని తుదకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల పేరిట సైతం జాబ్‌కార్డులు సృష్టించి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడి కావడంతో ఏపీడీ చర్యలకు ఉపక్రమించినట్లు ఏపీఓ గంగాభవానీ తెలిపారు. పూర్తిస్థాయి విచారణకు ఏపీడీ నాగరత్నమ్మ ఉత్తర్వులు ఇచ్చినట్లు వివరించారు.

విరాళాలు జిల్లా కార్యదర్శికి అందజేత

విశాలాంధ్ర–యర్రగుంట్ల : విజయవాడ వరదబాధితుల సహాయార్థం మండల సీపీఐ సమితి ఆధ్వర్యంలో ప్రజల నుండి సేకరించిన రూ.24, 260 మొత్తాన్ని మంగళవారం జిల్లా సీపీఐ కార్యదర్శి గాలిచంద్రకు అంద జేసినట్లు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి తెలిపారు. వరద బాధితులకు తమవంతు సహాయం చేసిన ప్రజలకు సుబ్బారెడ్డి కృతజ్ఞతలు తెలిపా రు. కార్యక్రమంలోగంగాసురేష్‌పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర– చెన్నూరు : రైతు సేవా కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసి, ఈ పంట మరియు ఈ కేవైసీ జరుగుతున్న తీరును పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 15 చివరి తేదీ కావున రైతులు ఈ పంట మరియు ఈ కేవైసీ ని పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. గ్రామంలోని వరి మరియు బంతి (చెండుమల్లి) పొలాలను సందర్శించడం జరిగినది వరిలో సూడోమానస్ లీటరు నీటికి పది గ్రాములు పిచికారి చేయడం వలన పాముపొడ మరియు అగ్గి తెగులు రాకుండా కాపాడుకోవచ్చని తెలియజేశారు. బంతి వేసిన పొలం సందర్శించి ట్రైకోడెర్మా పశువుల ఎరువులతో అభివృద్ధి చేసి, ఎరువులు వేయుట వలన పూలు నాణ్యత మరియు సైజు పెరుగునని తెలియజేశారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి సిబ్బంది పాల్గొన్నారు.